ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శనివారం 21 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 262 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు



# రణరంగంగా.. అసెంబ్లీ



**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీష్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీష్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను వాయిదా వేశారు స్పీకర్

సభ, తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు బీఆర్ఎస్ సభ్యులు. వెల్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరేశారు బీఆర్ఎస్ సభ్యులు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. పరస్పరం పేపర్లు విసురుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్షల్స్‌కి, బీఆర్ఎస్ సభ్యులకి మధ్య తోపులాట జరిగింది.బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డారు స్పీకర్ గడ్డం ప్రసాద్. భూభారతి బిల్లును అడ్డుకోవద్దని సూచించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యులు దాడికి యత్నించారంటూ మండిపడ్డారు మంత్రి పొంగులేటి. సభలో గూండాగిరి, దాదాగిరి చేస్తామంటే కుదరంటూ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ లోపలా బయట అధికార, విపక్షాల మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడిచింది. అయితే, బీఆర్ఎస్ సభ్యులు.. స్పీకర్‌ను కొట్టేంత పనిచేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది.

## బీఆర్ఎస్ నేతల దుమ్ము దులిపిన సీఎం రేవంత్..

**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్య మంత్రి ప్రసంగించారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా-ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.


కేసీఆర్‌పై ఆగ్రహం..

తెలంగాణలో ప్రతి సమస్య భూమితో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం వంటివారు భూపోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూ పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆత్మగౌరవం



## కెసిఆర్ కాపలా కుక్క కాదు భూములు దోచుకున్న వేటకుక్క

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి కాపలా కుక్కలాగా లేరని.. వేట కుక్కలా రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల పరం చేశారని అన్నారు. ఇదంతా ఓ పెద్ద దందా అని అన్నారు. 'ధరణి' పై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్ కు ఆదేశిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభలో ప్రకటించారు. ఇవాళ అసెంబ్లీ లో భూ భారతి బిల్లు పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరణి' పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1.50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూముల లూటీ పై ఫోరెన్సిక్ ఆడిట్ చేసి నిజాలు నిగ్గు తేల్చుతామన్నారు. ధరణి పేరుతో గత ప్రభుత్వం కొల్లగొట్టిన ఆస్తులను పేదలకు పంచుతామని ప్రకటించారు. దొరల స్వార్థం కోసమే ధరణిని తీసుకువచ్చారని మండిపడ్డారు మంత్రి పొంగులేటి.లిటిగేషన్‌లో ఉన్న భూములను పార్ట్-బీ లో పెట్టి ఆ భూములను సక్రమం చేసుకున్నారని తెలిపారు. దోచిన భూములను

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

### హాజరైన గవర్నర్ వర్మ, సీఎం రేవంత్, మంత్రులు



### ఎల్పీజీ ట్యాంకర్ మంటల్లో

## 11 మంది మృతి

41 మందికి తీవ్రగాయాలు.. పలువురి పరిస్థితి విషమం.. పలు వాహనాలు దగ్ధం
రాజస్థాన్‌లో జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం



## కేటీఆర్‌కు నిజాయితీ లేదు

### మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

కేటీఆర్ తన సమస్యను రాష్ట్ర ప్రజల సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కేబినెట్ ఆమోదం తీసుకొని ఈ కార్ రేస్‌కు మాజీ మంత్రి కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. ఇవాళ(శుక్రవారం)

# రణరంగంగా.. అసెంబ్లీ

**హైదరాబాద్, నవభారత్, డిసెంబర్ 20**

రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీశ్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.

బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీశ్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను వాయిదా వేశారు స్పీకర్

సభ, తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు బీఆర్ఎస్ సభ్యులు. వెల్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరేశారు బీఆర్ఎస్ సభ్యులు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. పరస్పరం పేపర్లు విసురుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్షల్స్‌కి, బీఆర్ఎస్ సభ్యులకి మధ్య తోపులాట జరిగింది.

బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డారు స్పీకర్ గడ్డం ప్రసాద్. భూభారతి బిల్లును అడ్డుకోవద్దని సూచించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యులు దాడికి యత్నించారంటూ మండిపడ్డారు మంత్రి పొంగులేటి. సభలో గూండాగిరి, దాదాగిరి చేస్తామంటే కుదరదంటూ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ లోపలా బయట అధికార, విపక్షాల మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడిచింది. అయితే, బీఆర్ఎస్ సభ్యులు.. స్పీకర్‌ను కొట్టేంత పనిచేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది.

## బీఆర్ఎస్ నేతల దుమ్ము దులిపిన

# సీఎం రేవంత్..

నిలబెట్టేదే భూమని, పేదల భూములు పరిరక్షించేందుకే పటేల్, పట్వారీ వ్యవస్థలను సైతం రద్దు చేశారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అద్భుతమంటూ ధరణి పోర్టల్ తీసుకొచ్చారని, ధరణి గురించి గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారని, కానీ వాస్తవాలు మరోలా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ పోర్టల్‌ను కేసీఆర్ కనిపెట్టలేదని, 2010లోనే ఒడిశా ప్రభుత్వం ఈ-ధరణిని తీసుకొచ్చిందని సీఎం వెల్లడించారు. ఒడిశా తెచ్చిన ధరణిలో లోపాలు ఉన్నాయని కాగ్ చెప్పిందని, కాగ్ తప్పుబట్టిన ధరణిని తెలంగాణలో ఎందుకు పెట్టారని అసెంబ్లీ వేదికగా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ తనకంటే గొప్పోళ్లు లేరని అనుకుంటారని, అందుకే ఆయన అలా ప్రవర్తిస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ధరణిపై తెలంగాణ అగ్రిమెంటు పలు దేశాలకు మారింది. ఫిలిప్పీన్స్, సింగపూర్, అమెరికా నుంచి ఐలాండ్ వరకూ వెళ్లింది. ఆర్థిక నేరాలకు పాల్పడే కంపెనీలు ఉన్న దేశాల్లో ధరణి కంపెనీ ఉంది. దాని నిర్వహణలో మన రాష్ట్ర పౌరులు ఎవరూ లేరు. కనీసం పక్క రాష్ట్రాలకు చెందిన వారూ లేరు. టీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలోనే ధరణి టెండర్లు వేశారు. ఐటీ శాఖ పరిధిలోనే టీఎస్‌టీఎస్ ఉంటుంది. ఆర్థిక నేరాలు చేసిన కంపెనీల ద్వారా డేటాను దేశం దాటించారు. ప్రజలను మోసం చేసి సమాచారాన్ని క్రిమినల్స్‌కు అందించారు. ఈ నేరాలకు ఏం శిక్ష విధించాలో తెలియాలంటే చట్టాలన్నీ చదవాలి. ధరణిలోకి డజన్ల కొద్దీ కంపెనీలు ఎందుకు వచ్చాయి?. మన భూముల సమాచారం మొత్తం విదేశాల్లో ఉంది.

ధరణి- సంచలన విషయాలు..

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులకే ధరణి టెండర్లు కేటాయించారు. సత్యం రామలింగరాజు సంస్థలతో ఉన్న బంధంతోనే ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. టెండర్లను రామలింగరాజు కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. మూడు కంపెనీలు సంయుక్తంగా టెండర్లు వేశాయి. ఆయా కంపెనీలపై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి. ఐఎల్ఎఫ్ఎస్(%×ాఖీూ%)కు చెందిన టెరాసిస్ కంపెనీకి ధరణి పోర్టల్ అప్పగించారు. ఈ టెరాసిస్ కంపెనీని ఫిలిప్పీన్స్ సంస్థ కొనుగోలు చేసింది. ఈ కంపెనీలోకి సింగపూర్ కంపెనీ కూడా వచ్చింది. ఒక శాతం వాటా ఉన్న గాదె శ్రీధర్‌రాజు సీఈవో అయ్యారు. రకరకాల కంపెనీలకు ఇందులో వాటాలు ఉన్నాయి. ఈ వాటాలు అనేక చేతులు మారాయి.

రెవెన్యూ శాఖ, సీఎం దగ్గర ఉండాల్సిన సమాచారం విదేశాలకు వెళ్లింది. ఇన్ని అవకతవకలు ఉన్నా అద్భుతమంటూ ఎన్నికల్లో మాట్లాడారు. ఇవన్నీ మేము గత ఎన్నికల ముందే చెప్పాం. ధరణిలో మార్పులు చేయాలంటే ప్రభుత్వ అనుమతి ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించి కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. ధరణి పేరుతో వాళ్ల అరాచం, దుర్మార్గం చెప్పలేని స్థాయికి చేరింది. అనుమతి లేకుండా వ్యక్తిగత సమాచార సేకరణ నేరం. గాదె శ్రీధర్‌రావు ద్వారా విదేశాలకు సమాచారం పంపించారు. వాళ్లు ఒక్క క్లిక్ కొడితే సమాచారం మొత్తం నాశనమవుతుంది. మన దగ్గర ఉన్న సర్వర్లూ క్రాష్ అవుతాయి. అందుకే విచారణకు ఇవ్వడంపై ఇంతకాలం ఆలోచన చేశాం. విదేశాలకు వెళ్లి వివరాలు ఇవ్వాలని కోరినా సహకరించలేదు.

ఫార్ములా- అసలు విషయం ఇదే..

ఫార్ములా ఈ-కార్ రేసుపై చర్చకు బీఏసీలో బీఆర్ఎస్ నేతలు ఎందుకు కోరలేదు. మూడు నెలల నుంచే దీనిపై చర్చ జరుగుతోంది. మేము ప్రమాణ స్వీకారం చేసినప్పుడే %ఖీజుూ% కంపెనీ ప్రతినిధులు నన్ను కలిశారు. కేటీఆర్‌తో చీకటి ఒప్పందం ఉందని వాళ్లే మాకు చెప్పారు. మీరూ సహకరించాలని మమ్మల్ని వారు కోరారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌లో అసలు ఏం జరిగిందో తెలుసుకుందామనే ప్రయత్నంలోనే స్కామ్ మొత్తం బయటపడిందని" తెలిపారు.

## 30 వరకు కేటీఆర్‌ను

# అరెస్ట్ చేయొద్దు

ఉండడంతో ఈ పిటిషన్ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం ఎదుట శుక్రవారం విచారణకు వచ్చింది. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఉదయం 10.30 గంటలకు కేటీఆర్ తరఫు న్యాయవాదులు ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు కోరారు. లంచ్ మోషన్ రూపంలో అత్యవసర విచారణకు ధర్మాసనం అనుమతించింది.

మధ్యాహ్నం 3.30 గంటలకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం కేటీఆర్ తరఫున వాదనలు ప్రారంభించారు. కేవలం రాజకీయ, వ్యక్తిగత కుట్ర కారణంగానే ఈ కేసు పెట్టారని ఆరోపించారు. 'హైదరాబాద్ ఖ్యాతిని పెంచేందుకు, దేశంలోనే ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన తొలి నగరంగా నిలిపేందుకు అప్పటి ప్రభుత్వం కృషి చేసింది. అందులో భాగంగానే మూడు పక్షాల మధ్య మొదటి ఒప్పందం జరిగింది. ఈ రేసుకు ప్రజల్లో ఆసక్తి ఉంది. రూ.వందల కోట్ల వ్యాపారం జరిగింది. 9వ సీజన్ తర్వాత 10వ సీజన్ నిర్వహించే నాటికి స్పాన్సర్ వెనక్కి తగ్గడంతో రూ.కోట్లు వెచ్చించి చేసిన ఏర్పాట్లు వృథా కారాదని, ఈవెంట్ కుప్పకూలిపోకూడదని, హైదరాబాద్ ఖ్యాతి నిలబడాలని, ఫార్ములా రేస్ నిర్వహించిన అంతర్జాతీయ నగరంగా గుర్తింపు పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే స్పాన్సర్‌గా ముందుకొచ్చి రెండో ఒప్పందం చేసుకుంది. పిటిషనర్ వ్యక్తిగతంగా లబ్ధి పొందినట్లు, నిధులు దుర్వినియోగం చేసినట్లు ఎక్కడా లేదు. ఏమైనా విభేదాలు ఉంటే ఒప్పందంలో ఆర్బిట్రేషన్ క్లాజ్ ఉంది. కాబట్టి ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు ఎఫ్ఐఆర్‌లో లేదు.

మరోవైపు 14 నెలల కింద జరిగిన వ్యవహారానికి ఇప్పుడు కేసు పెట్టడం ఏంటి? 'లలిత కుమారి' 'చరణ్‌సింగ్' తీర్పుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం తీవ్రమైన కేసు నమోదులో జాప్యం ఉంటే ప్రాథమిక దర్యాప్తు చేయాలి. ఫిర్యాదు చేసిన మరుసటి రోజే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో ప్రాథమిక దర్యాప్తు ఎక్కడ ఉంది. కేసు నమోదు చేసిన అధికారే ప్రాథమిక దర్యాప్తు చేయాలి. కానీ, ఫిర్యాదుదారైన ప్రభుత్వం ప్రాథమిక దర్యాప్తు ముందే పూర్తి చేసిన తర్వాత ఫిర్యాదు చేస్తుందా? ఇదెక్కడి విడ్డూరం? ప్రభుత్వానికి అంత చిత్తశుద్ధి ఉంటే ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థను ఎందుకు నిందితుల జాబితాలో చేర్చలేదు? అంత దమ్ము ప్రభుత్వానికి ఉందా? ఆ సంస్థ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కోర్టులో కేసు వేసింది. అక్కడ పరువుపోతుందని ప్రభుత్వానికి తెలుసు. ఇది ఒక చట్టబద్ధమైన ఒప్పందం. దీనికి సంబంధించి వ్యక్తులకు క్రిమినల్ లయబిలిటీ అంటగట్టడం సరికాదు. ఈ-రేసపై ప్రజల్లో ఆసక్తి ఉంది. భారీగా వ్యాపారం జరిగింది. రూ.110 కోట్ల లాభం వచ్చింది. లాభం వచ్చిన వ్యాపారాన్ని ఎవరైనా కాదనుకుంటారా? ప్రస్తుత ప్రభుత్వం అత్యంత చెత్త నిర్ణయం తీసుకుంది. డబ్బులు చెల్లించకుండా ఒప్పందాన్ని ఉల్లంఘించింది. కేవలం రాజకీయ కుట్రతో నమోదైన కేసు కాబట్టి ఇది న్యాయసమీక్షకు నిలవదు. కేసును కొట్టేయాలి. అప్పటివరకు కేసులో పిటిషనర్ అరెస్ట్ సహా అన్ని ప్రొసీడింగ్స్‌పై స్టే ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

కేటీఆర్ పాత్ర ఏంటనేది దర్యాప్తులో తేల్చుతాం: ఏజీ

అసలు జరగని ఒప్పందానికి ముందే చెల్లింపులు చేశారని.. ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా, బిజినెస్ రూల్స్‌కు విరుద్ధంగా, రెగ్యులేటరీ అనుమతులు లేకుండా చెల్లింపులు చేశారన్న ఆరోపణలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం, ఏసీబీ తరఫున హాజరైన అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 'ప్రాథమిక దర్యాప్తు జరగలేదని పిటిషనర్ చేస్తున్న ఆరోపణ తప్పు. పిటిషనర్‌కు వ్యతిరేకంగా కేసు నమోదుకు గవర్నర్ అనుమతి పొందాం. అక్టోబరు 18న ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే, దర్యాప్తు అధికారి ప్రాథమిక దర్యాప్తు చేసిన తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రాథమిక కేసు లేదని ఆరోపిస్తున్నారు. అదీ నిజం కాదు. విదేశీ సంస్థకు చెల్లింపులు చేయడంలో తీవ్రమైన ఉల్లంఘనలు జరిగాయి. స్పాన్సర్ వెళ్లిపోయిన తర్వాత రెండో ఒప్పందం జరగడానికి ముందే చెల్లింపులు చేశారు. దీన్నిబట్టి పిటిషనర్‌కు దురుద్దేశం ఉన్నట్లే. రూ.55 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైంది.

డబ్బును విదేశీ మారకంలో చెల్లించారు. అది కూడా ఎన్నికల నియమావళి అమలులో ఉన్నప్పుడు చెల్లింపులు చేశారు. రెగ్యులేటరీ అనుమతులు లేకుండా, విదేశీ మారకంలో చెల్లించడం వల్ల హెచ్ఎండీఏకు అదనంగా జరిమానాలు పడ్డాయి. దీనికి తోడు మౌలిక సదుపాయాలకు అదనంగా ఖర్చుపెట్టారు. 110 కోట్లు లాభం వచ్చిందని చెబుతున్నారు. అలా వస్తే స్పాన్సర్ సంస్థ ఎందుకు డీఫాల్ట్ చేసి వెళ్లిపోయింది? ఎఫ్ఐఆర్ ఇప్పుడే నమోదైంది. ఎవరు నిందితులు? కేటీఆర్ పాత్ర ఏంటి? ఎవరు లబ్ధిదారులు? అనేది దర్యాప్తులో తేలుతుంది. ఎఫ్ఐఆర్ అనేది ప్రాథమిక రిపోర్ట్ మాత్రమే. అది ఎన్‌సైక్లోపీడియా కాదు. అన్ని విషయాలు చార్జిషీట్‌లో ఉంటాయి. చెల్లింపుల్లో తీవ్రమైన ఉల్లంఘనలు, బిజినెస్ రూల్స్‌కు విరుద్ధంగా జరిగినట్లు ఎఫ్ఐఆర్ నిరూపిస్తోంది. గవర్నర్ అనుమతి సైతం ఉంది. ఈ దశలో జోక్యం చేసుకోవడం వల్ల దర్యాప్తుకు తీవ్ర విఘాతం కలుగుతుంది' అని ఏజీ పేర్కొన్నారు.

## అందినకాడికి

# దోచేశారు.

ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ పేరు చేర్చడంపై అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు . దీంతో సభలో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దూషణలు, నిరసనలతో మొదలైన వాగ్వాదం అధికార, విపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య తీవ్ర పరిణామాలకు దారితీసింది. దీంతో మజ్లిస్ శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు ప్రజల కోసం పోరాడుతున్నారా ? లేకపోతే కుటుంబం కోసం పోరాటం చేయడానికి వచ్చారా? అని విరుచుకుపడ్డారు. మేము ప్రజల తరపున పోరాటం చేస్తున్నాం. మీరేమో ఒక కుటుంబం కోసం అసెంబ్లీలో పోరాటం చేయడానికి రావడం ఏంటని నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో సభ్యులు అనుసరించే వ్యూహం ఇదేనా...? దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

గత 10ఏళ్ళు తెలంగాణలో కచరా గవర్నమెంట్ ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. ఏఐఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ. ముమ్మాటికీ ధరణిలో అక్రమాలు జరిగాయని.. ధరణి కేవలం కేసీఆర్ కుటుంబం కోసం తీసుకొచ్చారని ఆరోపించారు. భూ భారతి బిల్లుపై చర్చ జరగనీయకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా నిరసించారు. మీకు కేసీఆర్ ఇదే నేర్పిస్తున్నారా?.. వ్యక్తిగత అవసరాల కోసం అసెంబ్లీలో ఇలా వ్యవహరించడం విచారకరమని అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కీలక బిల్లుపై చర్చకు సహకరించాలని కోరారు. అయినా, ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో నిరసనలు కొనసాగించారు. దీంతో, అసెంబ్లీలో గందరగోళ వాతావరణం సృష్టిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సభ నుంచి సస్పెండ్ చేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు అక్బరుద్దీన్.

## రాష్ట్రపతి నిలయంలో

# 'ఎట్ హోం'

శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం కార్యక్రమం నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులందరినీ రాష్ట్రపతి ముర్మ ఆప్యాయంగా పలకరించారు.



# కెసిఆర్ కాపలా కుక్క కాదు భూములు దోచుకున్న వేటకుక్క

బీఆర్ఎస్ నేతలు తమ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. కొన్నిచోట్ల భూములకు యజమానులు ఇక్కడ లేరని.. పాకిస్తాన్ వెళ్లిపోయారని, అధికారులు నో అబ్జెక్షన్ చెప్పారంటూ ఆ భూములను కూడా కాజేశారని పేర్కొన్నారు.

ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తులు మీద మాత్రమే బదలాయింపు అయిందన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన అక్రమాలను నిగ్గు తేలుస్తామని ధ్వజమెత్తారు. ధరణి పేరుతో నిరుపేదల ఆస్తులను కూడా కొల్లగొట్టారని ఆయన ఫైర్ అయ్యారు. అసెంబ్లీ లో ప్రతిపక్ష నేత కనిపించరని.. సభకు రారని సైటెర్లు వేశారు. రోజుకొక వేషంతో బీఆర్ఎస్ సభ్యులు డ్రామాలు ఆడుతున్నారంటూ మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాత్రి 16గంటలు..పగలు 8గంటలు..

**హైదరాబాద్,డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)**

సాధారణంగా ఒక రోజు అంటే.. పగలు 12 గంటలు, రాత్రి 12 గంటలు ఉంటుంది. అయితే శీతాకాలంతో పాటు కొన్ని సార్లు పగలు ఎక్కువగా ఉండటం, రాత్రుళ్లు తక్కువగా ఉండటం.. పగలు తక్కువగా ఉండి, రాత్రుళు ఎక్కువగా ఉండటం జరుగుతుంది. సాధారణంగా ఇలా జరిగే ప్రక్రియను అయానంతం సోల్?స్టీస్ అంటారు. తాజాగా అలాంటి రోజు ఈ ఏడాది డిసెంబర్? 21వ తేదీన రాబోతుంది. ఈ రోజున పగటి సమయం(8గంటలు) తక్కువగా, రాత్రి సమయం(16గంటలు) చాలా ఎక్కువగా ఉంటోంది.

శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజున సూర్యుని నుండి భూమికి దూరం ఎక్కువగా ఉంటుంది. అలాగే చంద్రకాంతి భూమిపై ఎక్కువ కాలం ఉంటుంది. శీతాకాలపు అయనాంతం ఏర్పడిన రోజున భూమి దాని ధ్రువం వద్ద 23.4 డిగ్రీల వంపులో ఉంటుంది. ఈ సహజ మార్పు కారణంగా 2024, డిసెంబరు 21న ఈ ఏడాదిలో అత్యంత తక్కువ పగలు, సుదీర్ఘమైన రాత్రి ఏర్పడుతుంది. భూమి దాని అక్షం మీద తిరిగే సమయంలో దక్షిణ అర్ధగోళంలో భూమి నుండి సూర్యుడి దూరం గరిష్టంగా ఉన్న రోజున అయనాంతం వస్తుంది. ఇది ఏటా రెండుసార్లు జరిగే ఘట్టం.

శీతాకాలపు అయనాంతం ఏర్పడే రోజు, తేదీ ఏటా మారుతూ ఉంటాయి. ఇక ఈ ఏడాది 21వ తేదీన ఈ అరుదైన ఘట్టం సంభవిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే అది డిసెంబర్ 20- 23 తేదీల మధ్యనే వస్తుంటుంది. డిసెంబర్ 21న భూమికి సూర్యునికి గరిష్ట దూరం ఉండటం వల్ల సూర్యకిరణాలు ఆలస్యంగా భూమిని చేరుతాయి. ఈ కారణంగా ఉష్ణోగ్రతలో స్వల్ప తగ్గుదల కూడా కనిపిస్తుంది. దీంతో శీతాకాలంలో ఏర్పడే అయనాంతంపై పలు దేశాలలోని ప్రజలు పలురకాల నమ్మకాలను పాటిస్తుంటారు. చైనాతో పాటు ఇతర తూర్పు ఆసియా దేశాలలో, బౌద్ధమతంలోని యిన్, యాంగ్ శాఖకు చెందిన ప్రజలు శీతాకాలపు అయనాంతం ఐక్యత, శ్రేయస్సును అందించే రోజుగా భావిస్తారు. ఉత్తర భారతదేశంలో శ్రీకృష్ణునికి నైవేద్యం సమర్పించి, గీతాపారాయణం చేస్తారు. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో పుష్య మాస పండగను ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడి ఉత్తరాయణ ప్రక్రియ శీతాకాలపు అయనాంతం నుంచి మొదలవుతుంది. అందుకే మన దేశంలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.

# ఎల్పీజీ ట్యాంకర్ మంటల్లో 11 మంది మృతి

జైపూర్, డిసెంబరు 20 : రాజస్థాన్‌లో జైపూర్-అజ్మేర్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. మంటల్లో చిక్కుకున్న ఎల్పీజీ ట్యాంకర్ వల్ల పలు వాహనాలకు ఆ మంటలు వ్యాపించి అవన్నీ దగ్ధం అవడమే కాక వాటిలో ఉన్న వారిలో 11 మంది మృత్యువాత పడ్డారు. మరో 41 మంది తీవ్ర గాయాలపాలవగా వారిలో సగం మంది పరిస్థితి విషమంగా ఉంది. శుక్రవారం ఉదయం 5.30 గంటలకు ఇంకా పూర్తిగా వెలుగు రాని సమయంలో ఎల్పీజీ ట్యాంకర్ మరో ట్రక్కును ఢీకొనడంతో దాని అవుట్‌లెట్ నాజిల్ పాడై గ్యాస్ లీకయ్యింది. లీకయిన గ్యాస్‌తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఎల్పీజీ ట్యాంకర్ వెనుక ఉన్న పలు వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయి. అలాగే జాతీయ రహదారిలో ముందు నుంచి వస్తోన్న వాహనాలూ మంటల్లో చిక్కుకోవడమేగాక ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. వాటిలో ఉన్నవారికి తప్పించుకొనే అవకాశం లేకుండాపోయింది. మంటల్లో చిక్కుకున్న వారు హాహా కారాలు చేస్తూ తమ వాహనాలు వదిలి అక్కడి నుంచి తప్పించుకొనే ప్రయత్నం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని 25కుపైగా అంబులెన్సుల్లో జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ ఆస్పత్రికి తరలించారు. 20 అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపు చేసేందుకు కృషి చేస్తున్నారు.

జాతీయ రహదారిపై దాదాపు 300 మీటర్ల వరకు మంటల్లో చిక్కుకున్న వాహనాలు ఉండడంతో ట్రాఫిక్ స్తంభించింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సవాయ్ మాన్ సింగ్ ఆస్పత్రిలో గాయపడిన వారిని పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. జైపూర్ కలెక్టర్ జితేంద్ర సోని మాట్లాడుతూ.. ఈ ఘటనలో 41 మంది తీవ్రంగా గాయపడ్డారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు ప్రకటించారు. దాదాపు 40 వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయని చెప్పారు. మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. కాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజస్థాన్ గవర్నర్ హరిభావు బగాడే ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ.. మృతులకు సంతాపం ప్రకటించారు. రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన వారి కుటుంబాలకి రూ. 5 లక్షల సహాయం, గాయపడిన వారికి రూ. లక్ష సహాయం ప్రకటించింది. ప్రధాని మోదీ మృతి చెందిన వారికి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

# కేటీఆర్‌కు నిజాయితీ లేదు

మీడియాతో మంత్రి సీతక్క చిట్‌చాట్ చేశారు. ప్రభుత్వం అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని నిలదీశారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను, అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అన్నారు.

బీఏసీలో ఈ ఫార్ములా మీద చర్చ కోసం బీఆర్ఎస్ ఎందుకు అడగలేదని అన్నారు. ముసుగు వేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని విమర్శించారు. జైలుకు వెళ్లి యోగా చేస్తానన్న కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారని ప్రశ్నించారు. కేటీఆర్‌కు నిజాయితీ లేదని.. అందుకే అల్లర్లకు ప్లాన్ చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శలు చేశారు.

అంబేద్కర్‌పై కేంద్ర హోంమత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకునే వరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఇవాళ(శుక్రవారం) గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... చట్టాలు ,న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయని చెప్పారు. బీసీలుగా చెప్పుకొనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమత్రి అమిత్ షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారని అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. దేశ ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం వేరు భగవంతుడు వేరన్న విషయం అమిత్ షా గుర్తించాలని అన్నారు. రాహుల్ గాంధీ దేవుని మొక్కుతాడు కానీ పబ్లిసిటీ చేయరని అన్నారు. బీజేపీ దేవుడిని మొక్కేదే పబ్లిసిటీ కోసమని విమర్శించారు. దేవుడు అనేది నమ్మకం ధైర్యం. భగవంతుడు అనేది వ్యక్తిగత విషయమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ పిలుపునకు సిద్ధంగా ఉంటారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ :20**

మహబూబాబాద్జిల్లా కేసముద్రం మండలం లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేసముద్రం మండలం, పెనుగొండ, బోడ మచ్చ తండలలో, లను ఆకస్మిక తనిఖీలు చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పక్కగా నిర్వహించాలని అన్నారు, కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టిక మందుల స్టాక్ వివరాలు ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి రోజు షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు, శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని సూచించారు.సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న కిచెన్ గదిని స్వయంగా సందర్శించారు. పిల్లలకు నాణ్యమైన రుచికర భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించదని తెలిపారు.తరగతి గదులలో పిల్లలతో మాట్లాడుతూ చదువుపై ఆసక్తితో ఉండాలని కేవలం విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణంలోని పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యా, సానిటేషన్ వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.ప్రత్యేక అధికారులు సైతం క్షేత్రస్థాయిలో వసతి గృహాలు తనిఖీ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి, సంబధిత శాఖల అధికారులు ఉన్నారు.

# వైభవపేతంగా మహా మార్ట్ ప్రారంభం!

## -అద్భుతమైన డిస్కౌంట్లు, అదిరిపోయే ఆఫర్లు!



**శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 20/అక్షరం న్యూస్..**

శంకరపట్నం మండలం కేశవపట్నం లో శుక్రవారం ఘనంగా మహాలక్ష్మి మార్టు ప్రారంభమైంది.మహాలక్ష్మి మార్ట్ స్టోర్ యజమాని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హెూల్ సేల్ ధరలకే మండల ప్రజలకు అతి తక్కువ ధరలతో నిత్యవసర సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు.అన్ని శుభకార్యాలకు,ఇంట్లో కిరాణా సరుకులకు,హెూల్ సేల్ ధరలకే అందిస్తామన్నారు.ప్రతి సామాన్యుడిపై ప్రత్యేక డిస్కౌంట్,ప్రతి కొనుగోలుపై మినిమం 5% డిస్కౌంట్ తో పాటు 1% క్యాష్ బ్యాక్ రివార్డ్ పాయింట్స్ పొందవచ్చు అన్నారు.ప్రత్యేకంగా పూజ సామాగ్రిపై ప్రత్యేక డిస్కౌంట్ అందించబడుతుందన్నారు.మండల ప్రజలు మహా మార్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహా మార్ట్ ప్రారంభోత్సవంలో సీనియర్ పాత్రికేయులు తాళ్ల పెల్లి సాగర్, బూర్ల వెంకటేష్,బుర్ర సత్యనారాయణ,దేవునూరి రవీందర్,కత్తెరమళ్ళ కిరణ్,చింతం వెంకటేష్,గరిగే రంజిత్ లను స్టోర్ యజమానులు శాలువాతో సన్మానించారు.

# కేశవపట్నంలో డ్రంక్ అండ్ డ్రైవ్!

## -పట్టుబడితే శిక్షతోపాటు జరిమానా.



**శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 20/అక్షరం న్యూస్..**

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తులకు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు కేశవపట్నం ట్రైనీ ఎస్సై సుమన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ సీ పీ అభిషేక్ మహంతి, ఎస్సై కొత్తపల్లి రవి ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. సుమన్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు.ఎన్నో రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించడం మూలంగా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిన సంఘటనలు ఉన్నాయని, హెల్మెట్ ఆవశ్యకత గుర్తించి ధరించడం అలవర్చుకోవలన్నారు. ట్రాఫిక్ రూల్స్ కంపల్సరీగా ఫాలో అవ్వాలని,రూల్స్ బ్రేక్ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య

-మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున.
-ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.
-పి.హెచ్.సి డాక్టర్ శ్రావణ్.





**శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 20/అక్షరం న్యూస్..**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం చింతలపల్లి,కేశవపట్నం 2 అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కవిత,స్రవంతి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. చింతలపల్లి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున,మండల వైద్య అధికారి డాక్టర్ శ్రావణ్ హాజరయ్యారు. నాగార్జున మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులు ఆడుతూపాడుతూ నీతి కథలు వింటూ పాఠాలను నేర్చుకుంటారు. మూస విధానంతో కొనసాగే బోధనకు స్వస్తి పలుకుతూ చిన్నారుల్లో ఆలోచనలు రేకెత్తిస్తూ మేథోశక్తిని పెంచేందుకుగానూ,చిన్నతనంలోనే భవిష్యత్‌కు అవసరమైన కార్యక్రమాలపై దృష్టి మళ్లిస్తే చిన్నారులు ఎంతో ఎత్తు కు ఎదిగే అవకాశం ఉందన్న ఉద్దేశంతో ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు.డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం,గురువారం పీహెచ్సీలో ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలు ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు ఆరోగ్యంపై తినాల్సిన ఆహారంపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్,హెల్త్ సూపర్వైజర్ అనిల్,పిఎస్ లు,ఏడబ్ల్యూటీలు ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సై చొరవతో... గుంతల పూడ్చివేత

## - వాహనాలు జాగ్రత్తగా నడపాలి- ఝరా సంగం ఎస్సై నరేష్

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్

వాహనదారులు నిర్లక్ష్యంగా వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా వాహనాలను నడపాలని ఝరాసంగం ఎస్సై నరేష్ సూచించారు. శుక్రవారం ఝరాసంగం మండలంలోని మాచునూర్ గ్రామ శివారు నుంచి కుప్పా నగర్, ఝరా సంగం వరకు రోడ్డుపై ఉన్న ప్రమాదకరమైన గుంతలను గుర్తించి సిబ్బందితో కలిసి కంకర,డాంబర్, వేసి మరమ్మత్తులు చేయించారు, ఇదే రోడ్డుపై గుంతలు ఉండడంతో గతంలో వృద్ధులు, గర్భిణీ మహిళలు, రోగులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. రోడ్డు మరమ్మత్రా కారణంగా ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. పలువురు వాహనదారులు ఎస్సై నరేష్ పై ప్రశంసల జల్లు కురిపించారు.



# నూతన బస్టాండ్ ముందు ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయండి .. వై విక్రమ్

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**



ఖమ్మం బైపాస్ రోడ్ నూతన బస్టాండ్ ముందు వెంటనే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా మంత్రులు, అధికారులు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి అని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ డిమాండ్ చేశారు శుక్రవారం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత కొద్ది కాలంలోనే బైపాస్ నూతన బస్టాండ్ వద్ద పలు భారీ ప్రమాదాలు జరిగి ఇద్దరు చనిపోయారు అని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన బస్టాండ్ బైపాస్ రోడ్ పై నిర్మించేటప్పుడు తగిన ప్రణాళిక లేకుండా ఆనాడు మాజీ మంత్రి హడావిడిగా నూతన బస్టాండ్ కట్టారని, బస్టాండ్ ముందు భాగాన వున్న ప్రైవేట్ స్థలాలు కొనకుండా తొందరపాటు తనం ప్రదర్శించడంతో ఈరోజు బైపాస్ రోడ్ పై వచ్చే వాహనాలకు ఇక్కడ బస్టాండ్ వుంది అనే అవగాహన లేకపోవడంతో వేగంగా వాహనాలు రావడంతో పలువురు మృతి చెంది, కొద్దిమందికి తీవ్ర గాయాలయ్యాయి అని ఆరోపించారు. భారీ లోడ్ తో వచ్చే లారీలు, మరోవైపు వేగంగా వస్తున్న ఇతల వాహనాలతో బైపాస్ పై ప్రమాదాలు పెరిగాయని తెలిపారు. వెంటనే జిల్లా మంత్రి, కార్పొరేషన్ కమిషనర్, %=ఒదీ% అధికారులు దృష్టి సారించి ప్రమాదాలు నివారణకు తగిన ప్రణాళికతో ముందుకు రావాలని కోరారు. బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడంతో పాటు ,%జజ% కేమెరాలు ఏర్పాటు చేయాలి అని, సరైన సూచనలతో రోడ్ కు ఇరువైపులా ట్రాఫిక్ బోర్డులు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్య పరిష్కారం కాకపోతే రోడ్ పైకి ఆందోళన చేయక తప్పదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ జబ్బర్ , పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు సిహెచ్ భద్రం, ఎస్ కె చిన్న హుస్సేన్, ఎస్ కె షఫీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మేనూ ఎలా ఉంది...

**మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా.... జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**
**రంజోల్ బాలికల గురుకుల పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.**
**విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్**



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్**

నూతన మెనూ ఎలా ఉంది. మెనూ ప్రకారం గురుకుల పాఠశాలలో వంటలు వండుతున్నారా నాణ్యతతో కూడిన భోజనం పెడుతున్నారా అంటూ విద్యార్థులను ప్రశ్నించి,విద్యార్థుల సమస్యలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలుసుకున్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలం రంజోల్ బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశము వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన మెనూ అమలుపై ప్రశ్నలను విద్యార్థుల ను అడిగి సమాధానం రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటగది స్టోర్ రూమ్ , కూరగాయలు బియ్యం చింతపండు తదితర సామాగ్రి ఎలా ఉందని కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం భోజనాలు అందించాలని ప్రిన్సిపల్ ఆదేశించారు. ఈ తనిఖీ లో జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి. రామ్ రెడ్డి.మండల ప్రతేక్య అధికారి.బిక్షపతి.ఎంపీడీఓ. తాసిల్దార్. ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

**జహీరాబాద్ మండలం రాంజోల్ లో ఇంటింటి సర్వే పరిశీలించిన కలెక్టర్.**



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్**

సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. జహీరాబాద్ మండలం రాంజోల్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పండ్లను కలెక్టర్ వల్లూరరు క్రాంతి శుక్రవారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు . అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడత లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి , ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి. రామ్ రెడ్డి.
మండల ప్రతేక్య అధికారి.బిక్షపతి.ఎంపీడీఓ.
తాసిల్దార్. ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

## మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 20 / అక్షరం న్యూస్**

జహిరాబాద్ టౌన్ పట్టణం లోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజానికానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని ఏసు క్రీస్తు పుట్టినరోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారని అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని తీసుకురావాలని, ప్రజలంతా సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు మక్సుద్ రామలింగారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ ,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ముర్జల్ ,ఎఎంసి డైరెక్టర్ వంశీ,మొయిజ్, రాజ్ కుమార్ పాస్టర్లు రవి, రమేష్ ,బాబు, జైపాల్,పాల్ రాజ్ కాంగ్రెస్ నాయకులు తదితురులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 20:**



ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలనిమండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తెలిపారు, శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల కోసం మరోసారి దరఖాస్తు తీసుకొని అవకాశం కల్పించిందనిఅన్నారు, గతంలో ప్రజా పాలన దరఖాస్తు చేసుకొని వారు పైన తెలిపిన కలర్ జిరాక్స్ తీసి నేటి నుండి( శనివారం) ఆయా గ్రామ పంచాయతీలోని కార్యదర్శులకు దరఖాస్తుల ను పూర్తి చేసి అందజేయాలని తెలిపారు, అదేవిధంగారేషన్ కార్డు ఉన్నా లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని చెప్పే నాయకులను మాటలు నమ్మవద్దని, అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు, దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోళ్ల రవి గౌడ్ తెలిపారు

# మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ కు 5,116 రూపాయల విరాళం అందజేత

-విరాళం అందించిన తాడూరి రాజేశ్వరి - వెంకటి
-వారి కుమారులు తాడూరి రామకృష్ణ, తాడూరి శివక్రిష్ణ



**చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 20( అక్షరం న్యూస్ )**

చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన తాడూరి రాజేశ్వరి - వెంకటి, వారి కుమారులు తాడూరి రామకృష్ణ, శివక్రిష్ణ కుటుంబ సభ్యులు 5,116 వేల రూపాయలు ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు.

విరాళం అందించిన దాతలకు, వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# ఐకేపీ సిబ్బందిపై గ్రామ దీపిక ఫిర్యాదు..

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

తల్లాడ : ఐకేపీ సిబ్బందిపై శుక్రవారం తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. పోలీసుల వివరాలు ప్రకారం తల్లాడ మండలం కొడవటి మెట్ట (రెడ్డిగూడెం) గ్రామానికి చెందిన వరపర్ల దుర్గ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామదీపిగగా పనిచేస్తుంది. అక్టోబర్ నెలలో ఎటువంటి తీర్మానం, ఇన్ఫర్మేషన్ లేకుండా తొలగించినట్లు తెలిపారు. పలుమార్లు సిబ్బందిని అడిగిన పట్టించుకోలేదని అయినా సమాచారం లేకుండా తొలగించడం ఏంటని దుర్గా గురువారం ఐకేపీ ఆఫీస్ కు వెళ్లి అడిగే ప్రయత్నం చేయగా ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు, సీసీలు నరసింహారావు, సుందర్రావులు చేతులతో నెట్టుకుంటూ, బూతులు తిట్టారని దుర్గ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండలరావు తెలిపారు.

# హర్యానా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల మాజీ ఎంపీ నామ విచారం..

## రైతుల పక్షపాతి మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా .. మాజీ ఎంపీ నామ

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20( అక్షరంన్యూస్)**



భారత 6వ ఉప ప్రధాని చౌదరి దేవి లాల్ కుమారుడు ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ విచారం వ్యక్తం చేసారు. శుక్రవారం గురుగ్రామ్‌లో ఓం ప్రకాష్ చౌతాలా గుండెపోటుతో తుదిశ్వాస విడిచారని ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేశారు వారి మరణం తీరని లోట అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మంచి వ్యక్తి అని 1989 నుండి 2005 వరకు హర్యానాకు ముఖ్యమంత్రిగా పని చేసారన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకుంటూ ఆయన రైతుల పక్షపాతి అన్నారు. 15వ లోక్ సభ లో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయాన పలుమార్లు వారి తండ్రి చౌదరి దేవి లాల్ జయంతి వేడుకుల్లో పాల్గొనడం జరిగిందని, ఆ సభల్లో రైతులు భారీగా పాల్గొనే వారని నామ పేర్కొన్నారు. వారి కుటుంబం నుండి దాదాపు మూడు తరాల వారు ప్రజాసేవలో నే వున్నారని ఇప్పుడు నాల్గో తరం ఓం ప్రకాష్ చౌతాలా మనవడు, దుష్యంత్ చౌతాలా, జననాయక్ జనతా పార్టీ నాయకుడు, హర్యానా ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జనవరి చివరి నాటికి 850 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి**

**ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి**

**ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -20 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లాలో ప్రస్తుత సంవత్సరం కొత్తగా 850 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రస్తుత సంవత్సరంలో మన జిల్లాలో 436 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగిందని, ఈ సంఖ్యను జనవరి చివరి నాటికి 850 ఎకరాలకు తీసుకొని పోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి చివరి వరకు 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు కొత్తగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు



మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ కేశు కళ్యాణ్ కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో హైడ్రా కూల్చివేతలతో తనకు ఎలాంటి సంబంధం లేదు

**- ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 20 / అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్ లో జరిగిన హైడ్రా కూల్చివేతలు బాధకరమని, ఈ అంశంలో తనకు ఎలాంటి సంబంధం లేదని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు ఉపేందర్ నాథ్ రెడ్డి అన్నారు. అల్కాపూర్ లో జరిగిన కూల్చివేతలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఓ పక్క స్థానికంగా అధికారంలో ఉండి మరోపక్క రాష్ట్రంలో అధికారంలో ఉండి కూల్చివేతలను ఆపలేకపోయారని మండిపడ్డారు. కూల్చివేతలు చేపట్టిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మానేసి పరస్పరం ఆరోపణలు చేసుకోవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కులు, నాళాలు, చెరువులు అక్రమణా, కబ్జాల గురించి చట్ట ప్రకారం ప్రస్తావించామే తప్ప ఏనాడు వ్యక్తిగతంగా ఎవరి మీద ఫిర్యాదులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని,తాను తప్పు చేస్తే చట్టపరంగా చర్యలు చేపట్టాలని తాను సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న... డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

కారేపల్లి మండలం గిద్దవారిగూడెంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం మంద్రు పుల్లయ్య గురుస్వామి, కేలోత్ రవి గురు స్వామి ల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని స్వాములందరకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నలభై రోజులు కఠినదీక్షతో ఏకభుక్త%శీ% తో, కటిక నేలపై పడుకుని, పాదరక్షలు లేకుండా తమ వృత్తి ధర్మాన్ని మరువకుండా ఉండి శబరిమలై యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా అందరికీ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగల ఉపేందర్, బొబ్బలు ఉపేందర్,గోపికృష్ణ గురు స్వామి, దేగల కృష్ణ గడ్డమీది లింగయ్య, కన్నబోయిన ఉపేందర్ రామారావు శేఖర్ వెంకటేష్, రాము నవీన్ వినోద్ రాజేష్ గణేష్ లోకేష్ ఆదినారాయణ నవీన్ కృష్ణమూర్తి నగేష్ రాము మరియు అయ్యప్ప స్వాముల బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా భాధ్యతలు స్వీకరించిన చంద్రకళ..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఏవో (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) గా బి.చంద్రకళ శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వరంగల్ కమిషనరేట్ సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ...ఏవో గా పదోన్నతిపై ఖమ్మం పోలీస్ కమిషనరెట్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. ఆనంతరం అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాద్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ..శాంతి కుమారి ని కలిసిన ఎంపీడీవోల రాష్ట్ర సంఘం నాయకులు



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

గురువారం శ్రీమతి శాంతి కుమారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ని వారి చాంబర్లో వారిని ఎంపీడీవోల రాష్ట్ర సంఘం నాయకులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు తెలంగాణ గెజిటెడ్ అధికారుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు మరియు తెలంగాణ జేఏసీ సెక్రెటరీ జనరల్ సారధ్యంలో కలవడం జరిగింది. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యల కారణంగా సతమవుతున్నటువంటి ఎంపీడీవోల పరిస్థితిని వివరించడం జరిగినది. ఎలక్షన్ల ట్రాన్స్ఫర్ అనంతరం కేవలం గుండె జబ్బులతో 9 మంది ఎంపీడీవోలు చనిపోతే గడిచిన 15 రోజుల్లో నలుగురు ఎంపీడీవోలు చనిపోవడం చాలా దారుణము, హృదయ నిదారకమైనటువంటి సంఘటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించి మాట్లాడడం జరిగినది. వీటికి కారణాలలో ప్రధానం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరిగినటువంటి బదిలీలను తిరిగి వారి పాత జిల్లాలకు పంపుతామని ఫైలు గత ఐదు నెలలగా రకరకాలుగా పరిపాలన పారమైనటువంటి కారణమైన అంశాలతో ముడిపెట్టి ఆపడం వల్ల ఎంపీడీవోలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అదేవిధంగా ఎంపీడీవోలకు ఇచ్చే వెహికల్ అలవెన్స్ రెండు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడం వల్ల డ్రైవర్ జీతాలు, ఫ్యూయల్ చార్జెస్, రెంటు లాంటి అంశాలన్నీ వారి యొక్క జీతభత్యాలను ఇవ్వడం వల్ల ఆర్థికంగా మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. మరొక ప్రక్క గడిచిన 20 సంవత్సరాలుగా ఒకే పదవిలో కొనసాగుతూ ఎటువంటి ప్రమోషన్ లేకుండా ఉండడం ప్రమోషన్ సంబంధించినటువంటి ఫైలును కూడా ముందుకు కదపకుండా ప్రమోషన్ ఇవ్వకుండా ఆగడం జరుగుతా ఉన్నది. ఇంకొక దుర దుష్టకరమైన అంశం ఏమిటంటే పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖలు ఒక్కరే చూసినప్పటికిని పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి పనిచేసే ఎంపీడీవోలు సహాయ ప్రాజెక్టు అధికారిగా డిఆర్డిఏ లో పనిచేయాలంటే దానికి ఫారిన్ సర్వీస్ నియమాలను అప్లై చేస్తూ ఇవ్వడం అనేది దురదృష్ట కరమైన అంశం. ప్రభుత్వ నిబంధన అనుసరించి మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సెలవు మంజూరు చేసే అధికారము జిల్లా పరిషత్ సీఈఓ లకు మాత్రమే ఉన్నది . కానీ ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే అట్టి అధికారాలను జిల్లాలలో జిల్లా కలెక్టర్లు తీసుకోవడం వల్ల ప్రతి చిన్న అంశానికి సెలవు కొరకు జిల్లా కలెక్టర్ కలవడం జిల్లా కలెక్టర్లు సరైన సమయంలో సరిగా స్పందించనీ కారణంగా వారు ఉన్నటువంటి అత్యవసర కార్యక్రమాల్ని కూడా వాయిదా వేసుకోవడం కూడా ఎంపీడీవోలు తీవ్ర మనో వేదనకు అభద్రత భావానికి గురి కావడానికి కారణమవుతా ఉంది. తమ డిపార్ట్మెంట్ కు సంబంధం లేకపోయినా సమగ్ర కుటుంబ సర్వే కాని ఇందిరమ్మ సర్వే కాని అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు చేపించడం సీఎం కప్ క్రీడలు నిర్వహించడం లాంటి ప్రభుత్వం ఎంచుకున్నటువంటి ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములు అత్యంత విజయవంతంగా ప్రజాపాలన విజయోత్సవాలను కూడా జరుపుతున్నటువంటి మండల స్థాయి అధికారుల యొక్క పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడమే కాకుండా కనీస గౌరవాన్ని కూడా నోసుకోవడం లేదు. కాబట్టి గౌరవనీయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు కల్పించుకొని అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చి వెంటనే బదిలీలు చేపించాలని రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి వెహికల్ అలవెన్స్ ఇప్పించాలని , ప్రమోషన్ ప్రక్రియను వేగవంతం చేసి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, అలాగే రూరల్ డెవలప్మెంట్ లో పనిచేసే ఎంపీడీవోలకు ఓడి పనిచేసేలాగా చూడాలని, కనీస సెలవులు కూడా జిల్లా కలెక్టర్ కాకుండా సీఈవోలు మంజూరు చేసేలాగా ఉత్తర లెక్కించాలని ఈరోజు ప్రధాన కార్యదర్శి తో పాటు ప్రిన్సిపల్ సెక్రెటరీ ని, డైరెక్టర్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ వారిని కలిసి వారి యొక్క ఆవేదనను వినతిపత్రం రూపంలో సమర్పించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ తెళుౢరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ పద్మావతి యం.మోహన్ వైస్ ప్రెసిడెంట్, దివ్య దర్శనం, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దగ్ధం...





**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

దేశానికి హెూం మంత్రి గా వున్న వ్యక్తి ఎటువంటి సిగ్గు శరం లేకుండా దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమే అని %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా %దీజీూ% కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. శుక్రవారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించి హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సరితా క్లీనిక్ సెంటర్ లో దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.. అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా వున్నాయి అని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు అని విమర్శించారు మోడీ కూడా అమిత్ షా ను సమర్థించడం తీవ్ర అన్యాయం అని ఆరోపించారు. అమిత్ షా కు కేంద్ర హెూంశాఖ మంత్రి గా వుండే హక్కు లేదు అని వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరుకు ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు,
జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌ను అక్రమంగా ఇరికించేందుకే ఫార్ములా ఈ రేస్ కేసు - పట్లోళ్ల రూపా రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 20 / అక్షరం న్యూస్ :**

సీఎం రేవంత్ రెడ్డి కొండను తవ్వి ఎలుకను పట్టారని మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నగరాన్ని దేశంలోనే ఐటి రంగంలో తీర్చి దిద్ది అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. అలాంటి కేటీఆర్ పై నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేసులో ఇరికించాలనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్ పై అనవసర, అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రూ.55 కోట్లను కేటీఆర్ లూటీ చేసినట్లు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన కేసు మాత్రమే అని, ఈ కేసుతో కేటీఆర్ కు అయ్యే నష్టమేమీ లేదని అన్నారు. కేటీఆర్ పై చేస్తున్న కుట్రకు న్యాయపరంగా సమాధానం చెప్పడం ఖాయమని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.

**కూకట్ పల్లి డిసెంబర్ 20**

కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో అందజేశారు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యుల ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా ఓల్డ్ బోయిన్ పల్లి కి చెందిన పెద్దింటి లక్ష్మి కి 60 వేల రూపాయలు, అల్లాపూర్ కు చెందిన నూలు జాన్వి కి 60 వేల రూపాయలు చెక్కులను అందించడం జరిగిందని ఆయన వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందిస్తుందని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో మంచి కార్యక్రమాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆరోగ్యశ్రీ వంటి పథకాలను కూడా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందజేశామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారిని ఆదుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు బండి రమేష్. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య తూము వేణు, పుష్పారెడ్డి, రమేష్, కృష్ణ, మోయుజుద్దీన్, రేష్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ను కించపరిచేలా మాట్లాడటం బాధకరం

**- జాజాల రుద్రకుమార్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 20 / అక్షరం న్యూస్ :**

కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను నిండు సభలో కించపరిచేలా మాట్లాడడం అభ్యంతకరమని సిపిఎం పార్టీ గండిపేట్ మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్ అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరె మైసమ్మ చౌరస్తా దగ్గర డప్పు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ.. దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసి లో ఉన్న పేదల కోసం అన్ని కులాలు, మతాల వారికి సమానమైన హక్కులు కావాలని ముందు చూపుతో అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేపట్టారని తెలిపారు. మనుషులంతా ఒక్కటే అని చాటిన గొప్ప మేధావి అంబేద్కర్ వ్యాఖ్యానించారు. అలాంటి అంబేద్కర్ ను అవమాన పరిచేలా అమిత్ షా మాట్లాడడం తగదని వివరించారు. వెంటనే ఆయన రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అశోక్, సిఐటియు బీసీడబ్ల్యూ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు బచలకూర స్వామి, సిఐటియు బండ్లగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, నాయకులు సుభాష్, నరసింహ, రాము, మల్లయ్య, ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## నెక్నాంపూర్‌లో కళాజాత కమ్యూనిటీలో పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ కళాజాత కమ్యూనిటీ కార్యక్రమం విజయవంతం కావడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ఎవర్ నార్త్ మద్దతుతో నిర్వహించారు. అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు చిన్నతనం నుంచి పాఠశాలలకు చిన్నారులు వెళ్లడానికి ఎంతో దోహదం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కేటీఆర్ పైన కేసు నమోదు హేయమైనచర్య.

.హుజురాబాద్ డిసెంబర్ 20 బి ఆర్ యస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు హేయమైన చర్య అని యూత్ నియోజక వర్గ ఇన్చార్జి తొగరు శివకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ తుగ్లక్ పాలన సాగిస్తుందనిధ్వజమెత్తారు..ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేక ప్రతి పక్ష నేతల పై తప్పుడు కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.. ప్రజల్లో కేటీఆర్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక,,ప్రతి పక్ష హెూదాలో కేటీఆర్ తో తట్టుకోలేకనే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, దమ్ముంటే కే.టీ.ఆర్ పై పెట్టిన ఫార్ములా ఈ కార్ రేసు అక్రమ కేసు పైన చర్చించాలని, డిమాండ్ చేశారు.లేదంటే తెలంగాణ రాష్ట్రం అగ్ని గుండంవలెమారిపోతుందని,,మేము కేసీఆర్ సైనికులం ,,ఉద్యమ వీరులం,మీరు ఎన్ని కుట్రలు చేసినా,,ఎన్నెన్ని తప్పుడు కేసులు బనాయించిన భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరు పరిశీలన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 20:**
ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వేయర్ లను ఆదేశించారు.శుక్రవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రం తో పాటు ఖిలాశాపురం నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది? రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు? ఆన్లైన్ లో ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేశారని? సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు,రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే పూర్తయ్యాక ప్రతి ఇంటి నంబర్ లను రాసుకోవాలని, తద్వారా సర్వేయర్ లు తికమక పడకుండా ఆయా ఇళ్లలో సర్వే పూర్తయినట్లు తెలుస్తుందన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూర్చేందుకు దరఖాస్తు చేసుకున్న వారి సమగ్ర వివరాలను సేకరించి, తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్లైన్ నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, ఎంత మంది ఇంట్లో ఉంటారు? ఇది సొంత ఇళ్లేనా? ఇక్కడే కొత్త ఇల్లు కట్టుకుంటారా? లేదంటే వేరే ఎక్కడైనా ఏమైనా నివేశన స్థలం ఉందా? ఎన్ని గజాలు ఉంది? అని తదితర అంశాలపై క్లుప్తంగా వివరాలను సేకరించి, సర్వేయర్ లతో యాప్ లో నమోదు చేయించారు.దరఖాస్తుదారుల ఇంటి చిత్రాలను స్పష్టంగా తీసి, అప్లోడ్ చేయాలని, స్థలం, ఇంటికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వివరాల నమోదులోఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ హోసిమ్, ఎంపిడిఓ గార్లపాటిశ్రీనివాస్, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు కవిత,ఆడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో పఠనం

# గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు

### .. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రాథమిక విద్య పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

### ఓదెల లో శ్రీరాంపూర్ మండలం ఉపాధ్యాయులతో కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -20 అక్షరం న్యూస్**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు కల్పించాలని,వారిలో పఠనం ,గణితం సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నాను.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఓదెల ,శ్రీరాంపూర్ మండలాల ఉపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కాఫీ విత్ ఉపాధ్యాయుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, విద్యార్థులలో పఠనం, గణిత సామర్థ్యాలు పెంచాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో బోధన విధానంలో ఉన్న లోపాలను సవరించుకొని మీ పాఠశాలలోని 80 శాతం పిల్లలలో పఠన ,గణిత సామర్థ్యాలు పెంచినట్లయితే జిల్లా స్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలను పెంచుటకై మధ్యాహ్నం షెడ్యూల్ లో ఏడు, ఎనిమిది పీరియడ్స్ ను రిమీడియట్ బోధనను నిర్వహించాలని అన్నారు .ఈ



కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 3వ సారి రాష్ట్ర స్థాయి గణిత సెమినార్‌కు

# జిల్లా ఉపాధ్యాయురాలు కే అనిత ఎంపిక

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -20 అక్షరం న్యూస్**
రాష్ట్రస్థాయిలో జరిగే గణిత సెమినార్ కు ఎంపికైన పెద్దపల్లి జిల్లా గణిత ఉపాధ్యాయురాలు కే.అనిత ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాచీన వేద గణితం నుండి నేటి క్వాంటం కంప్యూటర్ ముఖ్య అంశముతో భాగంగా ప్రాచీన భారతీయ గణిత శాస్త్రవేత్తలు చేసిన కృషి వారు కనుగొన్న సూత్రాలు ,నేటి తరగతి బోధనకు ఏ విధంగా అన్వయించాలి , విద్యార్థులను గణితము పట్ల ఏ విధంగా ఆసక్తి కలిగించి వారు గణితంలో ముందంజ ఉండేటట్లుగా చేసే విధానాలు అనే అంశము పై కే.అనిత సెమినార్ పత్రము ఎంపిక కాబడిందని జిల్లా విద్యాధికారి తెలిపారు. వరుసగా రెండవ సారి పెద్దపల్లి జిల్లాకి చెందిన గణిత ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎంపిక కాబడిన గణిత ఉపాధ్యాయులు డిసెంబర్ 21న హైదరాబాద్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ లోని గోదావరి భవన్ లో తమ సెమినార్ ప్రదర్శించాల్సి వస్తుందని అన్నారు. రామగుండం మండలం యుపిఎస్ దుర్గయ్యపల్లి లో డేపూటేషన్ పై తన విధులు నిర్వహిస్తున్న కే.అనిత నిరంతర గణిత విద్యార్థిగా వినూత్న గణితోపకరణాలు చేసే దిశగా ప్రత్యేకత సాధించారని, ఇటీవల జరిగిన జవహర్ లాల్ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 లో భాగంగా జిల్లా స్థాయిలో ప్రైమరీ విభాగంలో వీరి పాఠశాల నుండి గణిత మోడలింగ్ అండ్ కంప్యూటింగ్ లో ప్రథమ స్థానం గెలుచుకున్నారని, ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ఆసక్తిని పెంపొందించే లాగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# 42 పడకల ఆసుపత్రిని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -20 అక్షరం న్యూస్**
నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి 2025 లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతో పాటు నాణ్యత అంశం లోనూ ఎక్కడ రాజీ పడవద్దు అని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో టీఎస్.ఎమ్.ఐ.డీసీ. ఈఈ ఏ.రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన మరమ్మతుల కోసం నిధుల మంజూరికి కృషి చేస్తా



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 20:**
మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న మహిళా సంఘ%శీ% భవన మరమ్మతుల కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నిధుల మంజూరికి కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళా సంఘం భవనంలో శుక్రవారం జరిగిన మహిళా సంఘం సభ్యుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జగదీష్ చందర్ రెడ్డిని మహిళా సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు అంబీరు అరుణ, పబ్బ నాగలక్ష్మి, నల్ల మౌనిక, నూనె వరలక్ష్మి. గాజులపాటి విజయ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోకలశ్రీనివాస్, ఎండి.యాకుబ్, గ్యార నాగరాజు, గౌస్మయా. సత్తయ్య, మహేష్, లక్ష్మయ్య, యాదగిరి, మటూరి పోశెట్టి, కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది రేవంత్ సర్కారు పనితీరు- ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పూర్రి స్వరూప గారు



**ములుగు జిల్లా /తాడ్వాయి/ డిసెంబర్ 20(అక్షరం న్యూస్)**
కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది రేవంత్ సర్కార్ పనితీరు అని ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పూర్రి స్వరూప గారు అన్నారు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే ఐటీ రంగంలో హైదరాబాదును అగ్రగామిగా నిలిపిన నాటి ఐటి మినిస్టర్ నేటి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు( కేటీఆర్) గారి మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా -ఈ రేసులో ఇరికించాలని ఆరు నెలలుగా విశ్వ ప్రయత్నాలు చేసి చివరికి విఫలయత్నం అయిందనీ అన్నారు . ఆఖరికి ఫిర్యాదులో పేర్కొన్న 55 కోట్ల రూపాయలలో ఒక్క పైసా కూడా కేటీఆర్ జేబుల్లోకి వెళ్లినట్లు నిరూపించలేకపోయారని మండి పడ్డారు.ఇది ఉద్దేశపూర్వకంగా జరిపిన ప్రయత్నమని రాష్ట్ర అభివృద్ధి చేతకాక ఇలా రాష్ట్రానికి గౌరవం పెంచిన వాళ్ళని బద్నాం చేయడానికి చేస్తున్న కుట్ర అని అన్నారు. ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చాలి గాని ప్రతిపక్షాలను జైల్లో పెట్టే పనుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందని ఇది ఎంత కాలం చెల్లదని ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని అన్నారు

## కారు ఓనర్స్ అసోషియేషన్ కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 20:**
రఘునాథపల్లి కారు ట్రావెల్స్ ఓనర్స్ అసోషియేషన్ కమిటీని గౌరవ అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్ సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంతల సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎండి.రంజాన్. ప్రధాన కార్యదర్శిగా రేసు కుమార్, కార్యదర్శిగా ఇంతియాజ్, కోశాధికారిగా నాసగోని సుమన్, కమిటీ సభ్యులుగా మరాటి వీరస్వామి, ద్యావర రాజు, రాగిరి సతీష్, బండి ప్రశాంత్ ఎన్నికయ్యారు

## రాత పరీక్షలు లేకుండానే ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 20.**
రాత పరీక్షలు లేకుండానే ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని రెండవ ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో రెండవ ఏఎన్ఎంలు 48 గంటల నిరవధిక దీక్ష చేపట్టారు. శుక్రవారం రెండవ ఏఎన్ఎంలు రాత పరీక్ష పత్రులను దగ్ధం చేసి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రెండవ ఏఎన్ఎంలు సంఘం బాధ్యులు విజయ్ కుమారి, నూర్జహాన్ లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రెండవ ఏఎన్ఎంలు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం అందించే చాలి చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రభుత్వం రాత పరీక్షలు రాస్తేనే ఉద్యోగాలు క్రమబద్ధీకరిస్తామని చెప్పడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహర్షించుకొని ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి తమను, తమ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాదిమంది రెండవ ఏఎన్ఎంలు ఎన్నో ఏళ్లుగా వృత్తినే నమ్ముకుని ఉన్నామని, అలాంటి వారిని ఇప్పుడు ప్రభుత్వం ఈ విధముగా చెప్పడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన రాత పరీక్ష విధానాన్ని పునర్ పరిశీలించి దాని నుండి తమకు మినాయింపు ఇచ్చి, ఉద్యోగాలను క్రమబద్ధీకరించి తమని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ పద్మావతి జ్యోతి మరియమ్మ, నస్రిమ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు బ్లాంకెట్ల పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు20:**
చలికాలంలో చలి తీవ్రతను తట్టుకోవడానికి మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినులకు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్వప్న, పంచాయతీ కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పని తీరు మెరుగు పర్చాలి

..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -3 నెలలో మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు
-ఎన్.పి.ఏ తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
-స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యం చేరుకోవాలి
-స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -20 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి 9102 మహిళా సంఘాలకు సుమారు 478 కోట్ల రుణాల మంజూరు చేయడం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 3898 సంఘాలకు 322 కోట్ల 68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, నిర్దేశిత లక్ష్యంలో 67.51% రుణాలు మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యంలో పెండింగ్ బ్యాంకు లింకేజీ రుణాలను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ 3 నెలల కాలంలో పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రేడింగ్ ఈ ఉన్న స్వశక్తి మహిళా సంఘాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని బి, లేదా ఏ గ్రేడింగ్ వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలలో నూతనంగా మహిళలను జాయిన్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఒదిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వీటీసీ లో యోగా కార్యక్రమాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థ ఆర్.జి 2 పరిధిలోని వృత్తి శిక్షణ కేంద్రంలో యోగా శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. వృత్తి శిక్షణా కేంద్రమునకు వచ్చే శిక్షణార్థులకు విటిసి మేనేజర్ మురళీకృష్ణ ప్రత్యేకంగా యోగాసనాలు ధ్యానంపై శిక్షణ ఏర్పాటు చేస్తున్నారు . ధ్యానం మరియు యోగాసనాల ద్వారా శిక్షణార్థులు మానసికంగా శారీరకంగా పటిష్ట స్థితిని ఏర్పరచుకొని మనసును ఏకాగ్రత సాధించుకొని గనులలో పూర్తిస్థాయిలో పనిచేయుట కొరకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు. దీనికిగాను యోగా గురువు బాలయ్య ద్వారా సింగరేణి సంస్థ అర్జీ 2 వీటీసీకి నూతనంగా వచ్చే శిక్షణార్థులందరికీ యోగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఇన్స్ట్రక్టర్స్ మహేష్ కిషోర్ సతీష్ మరియు సీనియర్ అసిస్టెంట్ తిరుపతి సహకరిస్తూ శిక్షణార్థులు పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నారు

## ప్రజల సౌకర్యార్థం పన్నూరు వాగుపై బ్రిడ్జి నిర్మించండి

– మంత్రి శ్రీధర్ బాబును కోరిన మాజీ ఎంపీటీసీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలోని పన్నూర్ వాగుపై ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి ఏర్పాటు చేయాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ కోరారు. పన్నూరు వాగు పై బ్రిడ్జి లేక వాగు అవతలి వైపు ఉన్న పొలాలకు మరియు మదన పోచమ్మ ఆలయానికి వేళ్ళే నందుకు వర్షాకాలంలో వాగుపై బ్రిడ్జి లేక పొలాల వెళ్లే రైతులు మరియు గుడికి వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయం పై తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించడంతో. శుక్రవారం రామగిరి మండలం పన్నూర్ గ్రామం లో పంచాయతీరాజ్ ఏఈ వర లక్ష్మి ,వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ వాగు వద్దకు వచ్చి ఎస్టిమేషన్ కోసం మెజర్మెంట్ తీసుకోవడం జరిగింది. త్వరితగతిర నిధులు విడుదల చేయాలని మంత్రి శ్రీధర్ బాబును చిందం మహేష్ కోరారు.

# అలరించిన వెల్ బేబీ షో

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని డిస్పెన్సరీ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు నిర్వహించిన వెల్ బేబీ షో పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. సింగరేణి ఉద్యోగుల కుటుంబాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబాల చిన్నారులను ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచడాన్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు. పిల్లలకు వారి చిన్నతనం నుంచే కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలని, క్రమశిక్షణతో పాటు మంచి అలవాట్లు నేర్పిస్తే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. పిల్లల అల్లరిని, ఏడుపును తగ్గించడం కోసం తల్లిదండ్రులు సెల్ ఫోన్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. పిల్లలను ప్రకృతికి దగ్గరగా పెంచేలా చూడాలని సూచించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు, కె.విజయలక్ష్మి వేంకటేశ్వర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం



కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఎస్వోటుజియంలు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్లు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆదినారాయణ, పద్మ, నజ్మా, డిపియం గుర్రం శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**ములుగు/నూగురు వెంకటాపురం/డిసెంబర్ 20/అక్షరం న్యూస్:-**



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబే ద్కర్ పై కేంద్ర హెూంశాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. యావత్ భారతజాతి దేవుడిలా కొలిచే అంబేద్కర్ పై అమిత్ షా అను చిత వ్యాఖ్యలు చేసినందుకు జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. హెూంమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యువజన నాయకులు బాల సాని వేణు,సీనియర్ నాయకులు కాల్వ సుంద ర్రావు,శ్రీరాముల రమేష్,మాజీ ఎంపీటీసీ గార్ల పాటి రవి,పల్నాటి ప్రకాష్, పిల్లారి శెట్టి మురళి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయక పోడ్ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి -ఉత్తర తెలంగాణ ఇంచార్జి గాలి సమ్మయ్య



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 20/ అక్షరం న్యూస్:-**

నాయక పోడ్ కులస్తులు విద్య,ఉద్యోగ,ఉపాధి, సంక్షేమ,రాజకీయ రంగాల్లో చైతన్య వంతులై అభివృద్ధి చెందాలని ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి గాలి సమ్మయ్య నాయక పోడ్ అన్నారు. మండల కేంద్రంలో నాయకులగూడెంలో ములుగు జిల్లా కో చైర్మన్ గుర్రపు రామరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ తెగలలోని ఉపకులాలకు వర్గీకరణ తోనే న్యాయం జరుగుతుందని అన్నారు. భారత అత్యున్నత ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. తెగలు,ఉపకులాల జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో సామాజిక న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయక పోడ్ మండల బాధ్యులు బానారి సమ్మయ్య సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కోఆర్డినేటర్ గా ఇండ్ల లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ ఉమ్మడి నరసింహ,సోషల్ మీడియా ఇంఛార్జ్ గా భానారి సురేష్ లను నియమించారు. ఈ సందర్భంగా బానారి సమ్మ య్య మాట్లాడుతూ..నాయక పోడు గ్రామాల్లో చైతన్యం-రాజ్యాధికారం అనే ఎజెండాతో ప్రజ లను చైతన్యవంతం చేయాలని ఆదిశగా అంద రం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కార్య కర్త నుండి నాయకునిగా ఎదగడానికి సహ కరిం చిన వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బ సుధాకర్, వ్యవస్థాపక కో ఆర్డినేటర్ దళితరత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ,వర్కింగ్ కమిటీ సభ్యులు బొల్లెం సారయ్య,ఉద్యోగుల విభాగం సమన్వయకర్త పత్తిరి వెంకటేశ్వర్లు,ఆదివాసీ- మాదిగ దండోరా సంఘాల సమన్వయకర్త వావిలాల స్వామి మాదిగ,యువసేన విభాగం జాతీయ సమన్వయకర్త ఇండ్ల సమ్మయ్య, విద్యార్థి విభాగం తెలంగాణ స్టేట్ ఇంఛార్జ్ ఉనేని మధు,మహిళావిభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గంటమోరీ భాగ్యలక్ష్మీ లకు బానారి సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ మున్సిపల్ రోడ్డు వెడల్పులో భాగంగా పట్టణంలోని పలు అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శుక్రవారం రోజున మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులు చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండా చౌరస్తా వరకు మరియు చాకలి ఐలమ్మ విగ్రహం నుండి పైడ బజార్ దేవిడి వరకు రోడ్డు వెడల్పు పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సిబ్బందిచే కొలతలను పరిశీలించారు ఈసందర్భంగా గుత్తేదారున్ని పనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కోరారు ఈకార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్ మున్సిపల్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్

## హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్.

**హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 20(అక్షరం న్యూస్ )**



భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ సమస్య యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చు ను నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ ఫ్లాగ్ మార్చ్ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరి మల్లె చెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, మార్కెట్ యార్డ్, మళ్లీ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, హుస్నాబాద్ ఎస్ మహేష్, కోహెడ ఎస్ఐ అభిలాష్, ఆర్ఎఎఫ్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది 80 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌పై పెట్టిన

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

### ఫార్ములా ఈ–కార్ రేసింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచిన కేటీఆర్

### రామగుండం మాజీ శాసనసభ్యులు, కోరుకంటి చందర్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఫార్ములా ఈ–కార్ రేసింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను.. రాజకీయ కక్షలతో అక్రమ కేసులు పెడుతున్నదని రేవంత్ సర్కార్ దిగుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్త టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం ఆవరణలో .టీ.ఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... ఏదో ఒక విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కేటీఆర్ను బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు రేవంత్ సర్కార్ దిగుతుందన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదన్నారు. రాష్ట్రం లో నడుస్తోంది ప్రజాపాలన కాదని పోలీసు పాలన అన్నారు. ప్రశ్నిస్తే కేసులు నిలదిస్తే అరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామిలను నేరవేర్చకుండా ప్రజలను డైవట్ చేసుందుకు కేటీఆర్ గారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఉద్యమాల గడ్డ రామగుండం నుండి రెవంత్ రెడ్డి పాలన పతనం ప్రారభంమైయుందన్నారు. కే.టీ.ఆర్ గారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేదాకా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు సాగుతాయని హెచ్చరించారు. రాబోవు కాలంలో ప్రజా కోర్టులో రేవంత్ సర్కారుకి తగిన శాస్తి జరగడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, గోపు అయులయ్య యాదవ్, కార్పోరేటర్లు గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చే వేణు బోడ్డు రవీందర్ మేతుకు దేవరాజ్ రాకం వేణు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ సట్టు శ్రీనివాస్ తోకల రమేష్ నూతి తిరుపతి సింహచలం రత్నకర్ చెలకలపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి నీరటి శ్రీనివాస్ కృష్ణస్వామి ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ రామరాజు ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి కొడి రామకృష్ణ యాసర్ల తిమ్మెతి కర్రి ఓదేలు గడ్డం నారాయణ నిట్టూరి రాజు బోయ రాజ్ శేఖర్ నవిత నాగరాజు సారయ్య నాయక్ అల్లి గణేష్ బచ్చాల రాములు కనకలక్ష్మి సరళ రవి కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 20.**




ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతముగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులను చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమంతో తమ నిరసన ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం చెరువు తీసుకుని పరిష్కరించాలని కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి, మా జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన కోరారు. ఈ సమ్మెకు టి పి టి ఎఫ్ పెద్దవంగరవ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, మరియు తొర్రూరు ,పెద్దవంగర పిఆర్టియు మండల అధ్యక్షులు జి రమేష్ కుమార్ పి ఆర్ టి యు తొర్రూరు మండల అధ్యక్షులు విప్లవ వెడ్డి ఉపాధ్యాయ సంఘాల నాయకులందరూ సమగ్ర శిక్ష ఉద్యోగులకి సంఘీభావం తెలిపారు. సమ్మెలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## శాంతిభద్రత పరిరక్షణలో

# అలసత్వనికి అవకాశం ఇవ్వొద్దు..

### కన్విక్షన్ రేట్ పెంచాలి.... నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలి

### నేరాల నియంత్రణకు మెరుగైన ప్రొయాక్టివ్ పోలీసింగ్ నిర్వహించాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో వార్షిక నేరా సమీక్షా ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా శుక్రవారం నిర్వహించారు. అన్ని రకాల కేసులపై సమీక్షించారు. ప్రతి కేసులలలో డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు.ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి.నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి, సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు.సమన్స్, %చీడీఔ% వారంట్స్ ఎగ్సిక్యూటివ్ చేయాలని, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ప్రోయాక్టివ్ పోలీసింగ్ పై అధికారులు సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని సిపి గారు అధికారులకు సూచించారు. మహిళలు చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు అవలంబించాలన్నారు.నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించి తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. నూతన సంవత్సరం నుండి అధికారులు చేస్తున్న విధుల పర్ఫామెన్స్ ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీలు, అసాంఘిక శక్తులు, మావోయిస్టులపై దృష్టి కేంద్రీకరించాలి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.నేరాల నింంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ 24%ఇ%7 నిర్వహిస్తు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకుయా నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలిడ100 కు వచ్చే ఫోన్లకు ప్రతిస్పందన సమయాన్ని మెరుగుపరుచుకునే విషయంలో దృష్టి సారించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలనిప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలి. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతను మరింత మెరుగుపరిచేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి చర్యలు చేపట్టాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలి అని సూచించారు.2/ సిసిసి పిటిషన్లు పెండింగ్ లేకుండా త్వరత గతికన పూర్తి చేయాలి.ప్రజావాణి, %జజజ% ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి.ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని సిపి గారు అధికారులకు ఆదేశించారు.భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు.ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఇంటిలిజెన్స్ ఎఒ తసాస్ మాలిక్ , ఏ ఓ శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ శ్రీనివాస్, శ్రీధర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ మనోజ్ కుమార్, సిసి హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ న్యూస్**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రామగుండం ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిత్ లోని లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో హై స్కూల్ విద్యార్థులకు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గోదావరిఖని అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రమేష్ మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు అంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. అలాగే యువత డ్రగ్స్ కి బానిస కాకుండా ఉండాలని, మరియు డ్రగ్స్ గురించి పలు సూచనలు చేయడం జరిగినది మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్, షి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ మల్లన్న, సభ్యులు సురేష్, స్నేహలత, సీడీపీఓ అలేఖ్య పటేల్ మరియు డి హెచ్ ఈ డబ్బింగ్ సంధ్య,సఖి ఎల్ సి, సుమతి, ఎన్జీవో టీమ్ హెడ్ మాస్టర్ జయరాం, సూపెర్వైషర్ సరస్వతి, ప్రకృతి ఇంచార్జి. కిరణ్ఉపాధ్యాయులు ,200 ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు.

## ఎయిడ్స్ రైత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి...

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు మురళీధర్.






**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 20**

ఎయిడ్స్ రైత జిల్లాగా మార్చేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు మురళీధర్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు మురళీధర్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపులు ,డ్రగ్ అబ్యూసర్లు, ఫిమేల్ సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్లు, యం.యస్. యం. గ్రూప్ ల వారిని గుర్తించి, హెచ్ఐవి నియంత్రించడంలో సమిష్టిగా సమన్వయంతో పనిచేసి నివారణకు కృషి చేయాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో %చీూజూ,ు+ూూజూ ూచీణ ఐవీనూ% సహకారంతో జిల్లాలో హెచ్ఐవి నిర్మూలించాలని, మన జిల్లాని హెచ్ఐవి లేని జిల్లాగా మనందరం కలిసి పనిచేయాలని, పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయకుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ సారయ్య, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం మేనేజర్ శాంతరాజు, లింక్ వర్కర్ మేనేజర్ ముస్తాక్, ఐ సి టి సి కౌన్సిలర్ రమేష్ మరియు కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని సిఐటియు నిరసన




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో బీఆర్ అంబేద్కర్ ని అవమానపరుస్తూ మాట్లాడడాన్ని సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, అమిత్ షా రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణలు కోరాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఎన్టిపిసి లో ర్యాలీ నిర్వహించారు. కళ్ళకు నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ, మనువాదం తలకెక్కిన బిజెపి,ఆర్ఎస్ఎస్ గత ఎన్నికల్లో తమకు 400 ఎంపీ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని చెప్పినవారికి ప్రజలు బుద్ధి చెప్పి గతం కంటే కూడా తగ్గించి 240 సీట్లకే పరిమితం చేసినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. కార్పొరేట్–మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న వీరు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగంలోని మౌలిక స్వభావాలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, ఫెడరలిజం, సోషలిజం లను తొలగించాలని చూస్తుంది. ఒక రాష్ట్రంలో ఒక్క దఫలో ఎన్నికలు జరపలేని వారు జమిలి ఎన్నికలను తీసుకొస్తున్నది. తద్వారా నియంతృత్వాన్ని ఈ దేశంపై రుద్దాలని చూస్తున్నది. తమ మనవాద విధానాల అమలుకి మన రాజ్యాంగం, దాన్ని రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడ్డంకుగా భావిస్తున్నారు. అందుకే అమిత్ షా అక్కసుతో బిఆర్ అంబేద్కర్ ని అవమాన పరుస్తూ మాట్లాడారు. అంబేద్కర్ పేరు విస్తృతంగా ప్రచారం పొందుతున్న నేటి పరిస్థితులలో అక్కసుతో అంబేద్కర్ గారిని అవమానించిన కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా గారు వెంటనే రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో నల్ల రిబ్బన్లను గంతలుగా కట్టుకొని నిరసన తెలియచేసిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కో–కన్వీనర్ తుంగపిండి మల్లేష్, నాంసాని శంకర్, కాదాసి మల్లేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు %ూ% సునీత , దేవక్క లక్ష్మణ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### కేరళ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే

# బిజెపి విధానాలు మార్చుకోవాలని సిఐటియు నిరసన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తూ, కేరళ వామపక్ష ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని మానుకోవాలని, దేశంలోనే అసంఘటిత రంగ కార్మికుల గత4 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కనీస వేతన జీవో 26,000/- రూ నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ, కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.సిఐటియు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ, కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతు కేంద్రాల్లోని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా కేరళలో వామపక్ష ప్రభుత్వం తనకున్న పరిమితులు, వనరులు ,అధికారాలతో ప్రజలకు మేలు చేస్తున్నదని, బిజెపి ప్రభుత్వం కేరళకు సహకరించకుండా వారి హక్కులను హరిస్తూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పెడుతూ, రాజకీయంగా దాడి చేస్తున్నదని మండిపడ్డారు.కేరళకు న్యాయబద్ధంగా రావలసిన వాటాల ప్రకారంగా నిధులు కేటాయించకుండా, ఆర్థికంగా ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా కేరళ ప్రజల హక్కులకు అండగా ప్రజలంతా నిలబడాలని వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలను బలపరుద్దామని తెలియజేస్తూ, సిఐటియు,ఎఐకెఎస్ ,ఏఐఏడబ్ల్యాయు అఖిలభారత కమిటీల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో 2024 డిసెంబర్ 11 -21 వరకు కేరళ సంఘీభావ దినం పాటించాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, ఎండి యాకూబ్, ఎండి షమీమ్, ఎం రవి,కనకయ్య, మల్లయ్య, సంపత్, సత్తయ్య, హనుమయ్య, మహమూద్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## వేమన మేఘకు అభినందనలు, ఆశీస్సులు తెలిపిన... ఆకుల గాంధీ



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

బ్యాడ్మింటన్ పోటీలలో విశేష ప్రతిభ చూపుతున్న మున్నూరుకాపు ముద్దుబిడ్డ వేమన మేఘ వర్షిత్ ను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అభినందించారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం (వరంగల్ క్రాస్ రోడ్)కు చెందిన వేమన శ్రీనివాసరావు కుమారుడు మేఘ వర్షిత్ చిన్నతనం నుంచే బ్యాడ్మింటన్ ఆడడం మొదలుపెట్టి,దానిపై మరింత మక్కువ పెంచుకున్నాడు, అంకితభావం,పట్టుదలతో ముందుకు సాగుతున్నాడు.ఖమ్మంలోని కేరళ హైస్కూల్ చదువుతున్న ఆయన పలు పోటీలలో పాల్గొని పతకాలు సాధించాడు.ఇటీవల ఖమ్మంలో జరిగిన సీఎం కప్ అండర్-15 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో సింగిల్స్,డబుల్స్,మిక్స్ డ్ డబుల్స్ వి శాఖ విశేష ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు.ఈ సందర్భంగా వర్షిత్ ను ఆకుల గాంధీ హృదయపూర్వక అభినందనలు తెలిపి ఆశీర్వదించారు.ఈనెల 27వతేదీన వరంగల్ నగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించి తన ప్రతిభా పాటవాలను చాటి చెప్పాలని,ఈ క్రీడలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకుల గాంధీ మనసారా ఆకాంక్షించారు, ఎల్లప్పుడూ తన దీవెనలు ఉంటాయని చెప్పారు.

# కలెక్టర్ మానవత్వం..

## పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు డుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని ఆడగటంతో... ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

## లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్

## 54మందికి రూ.13.81 లక్షల మేరకు లబ్ధి





**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంప్ ఆఫీసులో 54 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. తద్వారా మొత్తం రూ. 13లక్షల 81,500 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తోందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తోందని అన్నారు. ఆరోగ్య భరోసానందిస్తూ.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.. సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూస్తోందని చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు.. మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, కూసుమంచి మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు కోసూరి శ్రీను, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, కన్నెబోయిన సీతారాములు, రాయల పుల్లయ్య, మోషే, ఎయిర్టెల్ నరసింహారావు, కాంపాటి రమేష్, బోడ శ్రావణ్, సురేష్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# నిజమైన అబద్ధం!

అక్బర్‌కు ఓసారి వింత ఆలోచన వచ్చింది. వెంటనే.. 'మన దర్బారులోని వారు ఎవరైనా సరే అబద్ధం చెప్పి, అది అసత్యమని నాతో ఒప్పించాలి. అలా చేస్తే గనక నేను వంద బంగారు నాణేలు ఆ వ్యక్తికి బహుమతిగా ఇస్తాను. పది రోజులు వ్యవధి' అని చెప్పాడు. ఇది వినగానే సభలోని వారు ప్రతిరోజూ నోటికొచ్చిన అబద్ధాలను చెప్పి చక్రవర్తితో అవి అసత్యాలే అని నమ్మించడానికి ప్రయత్నించారు. 'ప్రభూ.. మా ఊళ్లో గుర్రం ఎగురుతుంది తెలుసా?' అన్నాడు ఓ కవి. 'ఇందులో అబద్ధం ఏముంది? పూర్వం రెక్కల గుర్రాలు ఉండేవట. అవి ఎంచక్కా ఎగిరేవట. ఈ విషయం నా చిన్నప్పుడు మా తాత చెబితే విన్నా' అన్నాడు అక్బర్. 'ప్రభూ.. గాడిద గుడ్డు నిజంగా ఉంది తెలుసా?' అన్నాడు మరో సభికుడు. 'ఎందుకుండదు.. తప్పకుండా ఉంటుంది. కోడిపెట్టకు గాడిద అని పేరు పెడితే.. అది పెట్టే గుడ్డు గాడిద గుడ్డే అవుతుందిగా' అన్నాడు చక్రవర్తి. ఇలా ఎవరు ఏం చెప్పినా.. తన వితండవాదంతో అక్బర్ వారిని నెగ్గనిచ్చేవాడు కాదు. చూస్తుండగానే తొమ్మిది రోజులు గడిచిపోయాయి. పదో రోజు సభ ప్రారంభమైంది. ఆఖరి రోజు కూడా ఎవరూ గెలవలేకపోయారు. అక్బర్ చివరిగా బీర్బల్‌ను చూస్తూ... 'ఏం.. బీర్బల్.. నువ్వు ప్రయత్నించకుండా అలా మౌనంగా ఉండిపోయావేంటి? పందెంలో ఓడిపోతావని భయమా?' అన్నాడు. 'పందెం సంగతి తర్వాత జహాపనా! మీరు ఇంత మంది ముందు మాట తప్పుతారేమో అని..' మధ్యలోనే ఆగిపోయాడు బీర్బల్. 'నేను మాట తప్పడం ఏంటి?' అన్నాడు అక్బర్. 'అదే ప్రభూ, నా పాండిత్యానికి మెచ్చి, మీ ఖజానాలో ఉన్న సొత్తంతా నాకు రాసిచ్చారు కదా! దాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేస్తే ఆ సంపద తీసుకుని వెళ్లిపోతా' అన్నాడు బీర్బల్. 'ఖజానా మొత్తం నీకు రాసిచ్చానా... మతి ఉండే మాట్లాడుతున్నావా... నువ్వు చెబుతున్నది పచ్చి అబద్ధం...' అన్నాడు అక్బర్. 'అవునా.. అయితే వంద బంగారు నాణేలు ఇప్పించండి. నేను ఇంటికి వెళ్లాలి' అన్నాడు బీర్బల్. 'ఏ వంద బంగారు నాణేలు?' అన్నాడు అక్బర్ కోపంగా. 'అదే జహాపనా! పందెంలో గెలిస్తే ఇస్తామన్నారు కదా!' అన్నాడు బీర్బల్. అక్బర్ వెంటనే నాలుక కరుచుకొన్నాడు. అప్పటికి కానీ అర్థం కాలేదు తనను బీర్బల్ పందెంలో ఓడించాడు అని. అన్నమాట ప్రకారం అక్బర్ బీర్బల్‌కు వంద బంగారు నాణేలు బహుమానంగా ఇచ్చి, సత్కరించాడు.

# ఆర్గానిక్ ఐస్‌క్రీమ్ కేరాఫ్ నెల్లూరు!




నీరో చక్రవర్తి గురించి వినే ఉంటారు. రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ ఉండిపోయాడన్న అప్రతిష్ఠని మూటగట్టుకున్న ఆ చక్రవర్తే... ప్రపంచానికి ఐస్‌క్రీమ్‌ని పరిచయం చేశాడనీ అంటారు.నాటి నుంచీ ఐస్‌క్రీమ్ కాలానికి తగ్గట్టు రకరకాల మార్పులకి లోనవుతూ వస్తోంది. మరి ఇది ప్రపంచమంతా సేంద్రియ జపం చేస్తున్న కాలం కదా! అందుకు తగ్గట్టే 'ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్' బ్రాండ్‌ని సృష్టించాడు... సుహాస్ బొమ్మిశెట్టి. నెల్లూరులో మొదలుపెట్టి ఆలిండియా స్థాయిలో హవా కొనసాగిస్తున్నాడు!పండ్లూ కాయగూరలే కాదు... బిస్కెట్లూ కేకులు కూడా ఇప్పుడు ఆర్గానిక్ అవతారం ఎత్తేస్తున్నాయి. 'అన్నీ సేంద్రియ మవుతున్నప్పుడు అలాంటి ఐస్‌క్రీములు ఎందుకు ఉండవు?' అన్న ప్రశ్నతో నెట్‌లో వెతికారనుకోండి... మనకు 'ఐస్‌బర్గ్ ఐస్‌క్రీమ్' అన్న బ్రాండ్ పేరే ముందుగా కనిపిస్తుంది! తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని మరే ప్రధాన నగరంలో ఉండి వాకబు చేసినా సరే... ఈ బ్రాండ్‌నే చూపించి 'నిమిషాల్లో తెచ్చిస్తాం' అంటాయి స్విగ్గీ, జొమాటోలు! దేశం నలుమూలలా అంతగా విస్తరించిందీ బ్రాండ్. అంతెందుకు, శ్రీవారు కొలువైన తిరుమలలో ఐస్‌క్రీమ్ ఔట్‌లెట్‌ను పెట్టిన ఏకైక బ్రాండ్ కూడా ఇదే. పాల నుంచి ప్యాకింగ్ దాకా అన్నింటా సేంద్రియానికే ప్రాధాన్యం ఇవ్వడం వల్లే తమ సంస్థకి కొండపైన అనుమతి వచ్చిందంటాడు 'ఐస్‌బర్గ్ ఐస్‌క్రీమ్' వ్యవస్థాపకుడు సుహాస్. ఇంటాబయటా ఇంతటి హవా కొనసాగిస్తున్న ఈ బ్రాండ్ ఎలా పుట్టిందో చూద్దామా...సుహాస్ బొమ్మిశెట్టిది నెల్లూరులోని బాలాజీ నగర్. ఫార్మసీలో పీహెచ్‌డీ చేశాడు. తన స్వస్థలమైన నెల్లూరులోనే ఓ పరిశ్రమ స్థాపించాలనుకున్నాడు. 2012లోనే అందుకు రెండున్నర కోట్ల రూపాయలు అవసరమయ్యాయట. అంత పెట్టుబడి పెట్టలేని సుహాస్ ఇంకేదైనా వ్యాపారం చేయాలనుకున్నాడు. నెల్లూరులో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండటం గమనించాడు. మహా నగరాల్లో లీటరు రూ.50 దాకా పలికే రోజుల్లో ఆ పట్టణంలో రూ.25కే పాలు దొరికేవి. అంత చవగ్గా దొరుకుతున్న ఆ పాలతో ఐస్‌క్రీమ్ వ్యాపారం చేయొచ్చన్న ఆలోచన వచ్చింది సుహాస్‌కి. అలా మూడు లక్షల పెట్టుబడితో 2013లో 'ఐస్‌బర్గ్' సంస్థని స్థాపించాడు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకపోవడంతో- తొలిరోజు షాప్‌లో పెట్టిన 45 లీటర్‌ల ఐస్‌క్రీమ్ మధ్యాహ్నానికంతా అమ్ముడుపోయింది. ఆ జోరు అలా కొనసాగి మూడునెలల్లోనే పెట్టుబడి తిరిగొచ్చేసిందట. 2018 నాటికల్లా హైదరాబాద్, విజయవాడ, బెంగళూరుల్లోనూ ఔట్‌లెట్‌లు పెట్టగలిగాడు. అప్పుడప్పుడే 'సేంద్రియం' అన్నపదం వ్యవసాయరంగాన్ని దాటి జనబాహుళ్యంలోకి వస్తోంది. దాంతో ఐస్‌క్రీమ్‌లనీ ఆర్గానిక్‌గా ఎందుకు తయారు చేయకూడదన్న ఆలోచన వచ్చింది సుహాస్‌కి. మిగతా ఉత్పత్తుల విషయం ఎలా ఉన్నా- ఐస్‌క్రీమ్‌లో విరివిగా ఉపయోగించాల్సిన చక్కెర, ప్రిజర్వేటివ్స్ వంటివాటికి సేంద్రియ ప్రత్యామ్నాయాలు తీసుకురావడం అంత సులభం కాదు. అందుకు సంబంధించిన పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ)కి పెద్ద ఎత్తున పెట్టుబడులు కావాలి. అయినా తాడోపేడో తేల్చుకుందామనుకున్నాడు సుహాస్. అప్పటిదాకా ఐస్‌క్రీమ్ బిజినెస్‌లో తనకొచ్చిన 80 లక్షల రూపాయల ఆదాయం మొత్తాన్నీ పణంగా పెట్టి పరిశోధనకి దిగాడు...పేటెంట్ సాధించాడు...ముందుగా చక్కెరకు ప్రత్యామ్నాయంగా పటికబెల్లాన్ని ఉపయోగి ంచడంపైన ప్రయోగాలు చేసి విజయం సాధించాడు. మిగతా ఐస్‌క్రీముల్లా పండ్ల నూనెల్ని వాడకుండా... పండ్ల రసాల్ని వాడగలిగాడు. ఇక, ప్రిజర్వేటివ్స్ కోసం- ఉత్తరాదిన ఆహార పదార్థాల్లో వాడే గోంద్‌ని ఉపయోగించే ప్రత్యేక విధానాన్ని ఆవిష్కరించాడు. ఆ పద్ధతికి పేటెంట్ కూడా సాధించాడు. అక్కడితో ఆగలేదు... ప్లాస్టిక్ అన్నది వాడకుండా పూర్తిగా కాగితాల తోనే కప్పులూ, క్యాబ్‌లని తయారుచేసేశాడు. ఈ సరికొత్త ఐస్‌క్రీమ్ ఉత్పత్తులతో 2018లో సంస్థ పేరుని 'ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్' అని మార్చాడు. మార్కెటింగ్‌కి పైసా ఖర్చు పెట్టకుంటేనేం, ఈ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్ ఆనోటా ఈనోటా పడి మంచి పేరుతెచ్చుకుంది. సుహాస్, అతని బృందం పడ్డ కష్టం ఫలించి పెట్టుబడులు చేతికొచ్చేశాయి. దేశవ్యాప్తంగా 125 కేంద్రాలకి ఈ సంస్థ విస్తరించింది. వాటికి 'డార్క్ స్టోర్స్'నీ జతచేసి స్విగ్గీ, జొమాటాల ద్వారా వినియోగదారులకి సరఫరా చేయసాగాడు సుహాస్. ఈ విజయంతోనే ఆగలేదు...రకరకాల ఫ్లేవర్‌లలో...వెనిలా, బటర్ స్కాచ్, చాక్లెట్ వంటి సంప్రదాయ ఫ్లేవర్‌లలోనే కాకుండా- పనస, మామిడి, కొబ్బరి నీళ్ళు, డ్రాగన్ ఫ్రూట్, జామ, బొగ్గు వంటి విభిన్న రుచుల్లో ఐస్‌క్రీముల్ని అందిస్తున్నాడు. ఒంటె, మేక పాలతోనూ వీటిని తయారుచేస్తూ ఏటా రూ.12 కోట్ల టర్నోవర్ నమోదుచేస్తున్నాడు.'ఐస్‌బర్గ్ ఆర్గానిక్ ఐస్‌క్రీమ్స్' అమ్మే ప్రతి ఐస్‌క్రీమ్ కవర్ మీదా క్యూఆర్ కోడ్ ఒకటి ఉంటుంది. దాన్ని స్కాన్ చేస్తే అందులో వాడిన సేంద్రియ ఉత్పత్తుల వివరాలూ, తమ సేంద్రియ ప్రాసెస్‌కి ప్రభుత్వం అనుమతిస్తూ అందించిన సర్టిఫికెట్‌ల వివరాలూ ఉంటాయి. కాబట్టి, ఇది అసలైన సేంద్రియమా బూటకమా అన్న అనుమానాలు లేకుండా... ఐస్‌క్రీమ్‌ని చప్పరించేయొచ్చు!

## ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ పనిచేసే వారి పని ఒత్తిడిని గుర్తించాలి

**ఆర్ఎంఓ సూపర్వైజర్లు వారి పనితీరుపై ఆగ్రహం ఆపాలి**

**మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మహిళా అధ్యక్షురాలు గుండె సుహాసిని**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 20/ అక్షరం న్యూస్ : ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్క్ చేస్తున్న వారిపై పని భారం ఎక్కువ అవుతుంది వారు చేసే పని కాకుండా బాత్రూమ్స్ కూడా క్లీన్ చేయమంటున్నారు శానిటేషన్ వర్క్ చేసేవాళ్లు వాళ్ల వరకు వాళ్లకే ఉంటది కానీ స్కావెంజర్ చేసే పని కూడా వాళ్ళనే చేయమండటం వలన వాళ్లకి అనారోగ్యానికి గురవుతున్నారు పని భారం ఎక్కువవుతుంది అలాగే మధ్యాహ్నం టైమ్ లో వాళ్లు భోజనం చేయడానికి కానీ వాళ్లు డ్రస్ చేంజ్ చేసుకోవడానికి గని వాళ్ళకి ఒక రూము కానీ ఒక ఏమీ లేదు దీన్ని పరిగణలోనికి తీసుకొని ఆర్ ఎం ఓ సూపర్డెంట్ ఆ రూము కేటాయించాలని కోరారు వర్కర్ లందరికీ జీతాలు రాక నాలుగు నెలలు కాబోతోంది వాళ్ళ ఇంటి కుటుంబ జీవనం గడపలేకపోతున్నారు తక్షణమే వాటిపై చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ ని ఒత్తిడి తెచ్చి వారికి నెలసరి జీతాలు వేపించేలా చేయాలి . ఈ కార్యక్రమంలో జిల్లా దేపంగి రమణయ్య మాదిగ ఎం ఎస్ పి తేల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్య వాణి రావులపల్లి ఈశ్వరయ్య భద్రాచలం సీనియర్ నాయకులు కనుక శ్రీనివాస్ తోకల దుర్గాప్రసాద్ బొక్కా రాంబాబు రాజు తదితరులు పాల్గొన్నారు

## పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 20 /అక్షరం న్యూస్ : స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయం నందు ఈరోజు చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వికలాంగులకు వృద్ధులకు కారు స్టాండ్ అధ్యక్షులు భాష్యం వెంకట రమణయ్య, మానవ హక్కుల జిల్లా కార్యదర్శి కిష్ట శ్రీనివాసరావు వాల్మీకి చేయూతతో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజాపెరియార్ వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది డాక్టర్ భానుప్రసాద్ సామాజిక ఉద్యమ నాయకులు ఈటె రాజేశ్వరరావు మాట్లాడుతూ. భద్రాచలంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి వికలాంగులకు వృద్ధులకు పేదలకు తమకు ఉన్నదాంట్లో అందరికీ మానవత్వంతో చేయూతనివ్వడం సాహసంతో కూడిన త్యాగమని అన్నారు. డబ్బు అందరి దగ్గర ఉన్న సేవ గుణం కొందరికే ఉంటుందని రుజువు చేస్తున్న సంస్థ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అని అన్నారు. భద్రాచలం పట్టణంలో ఉన్న మానవతావాదులు ముందుకొస్తే మరెన్నో కార్యక్రమాలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని, వికలాంగులు వృద్ధులు పేదలు ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ సరిపోక అనేక కష్టాలు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణస్వామి, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, సభ్యులు అప్పన దాసు బాబు, ఆళ్ల సత్యనారాయణ, బర్ల జాన్ కుమార్, ఉంగుటూరు వీరరాఘవులు, మర్మ చిట్టిబాబు, వికలాంగులు వృద్ధులు మరియు పేదలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలి.



హోం మంత్రిగా రాజీనామా చేయాలి.

సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీఆధ్వర్యంలో నిరసన..

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 20 /అక్షరం న్యూస్ : భారత పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు.. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అంబేద్కర్ అనే పేరును అనేకసార్లు సంబోధించాల్సిన అవసరం లేదని దానికి బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తి లభిస్తుందని కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా ను దేశం క్షమించదని అన్నారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాదశక్తి దేశంలో బిజెపిని నడిపిస్తుందని, రాజ్యాంగము స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని వారు దుయ్యబట్టారు. రాజ్యాంగంలో తొలగించే పుట్టలో భాగంగానే బిజెపి నేతలు ఇట్లాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు ఆరాధించే దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అట్లాంటి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించడం దారుణమైన చర్యని, దేశం క్షమించదని తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, సున్నం గంగా,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి, రాఘవయ్య, చాట్ల శ్రీను, జీవనజ్యోతి, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, ఏస్ . డి .ఫిరోజ్, ఏ.జె.గౌతమి, మచ్చ రమాదేవి,కనక శ్రీ, శాఖ కార్యదర్శులు ఝాన్సీ, ధనలక్ష్మి, రామకృష్ణ, రాధా ఆదినారాయణ తదితరులు, పాల్గొన్నారు.

## క్రైస్తవ భక్తి గీతాల పోటీ



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/డిసెంబర్ 20/ అక్షరం న్యూస్ : గాంధీనగర్, జగదీష్ కాలనీ భద్రాచలం నందు గల ఆనంద్ పాల్ ట్రస్ట్ నందు తెలంగాణ రాష్ట్ర స్టేట్ క్రిస్టియన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో పాటలు పోటీలు జరిగాయి క్రిస్టియన్ రైట్స్ బిషప్ డాక్టర్ ఆనంద్ పాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన గా పాస్టర్ పాస్టర్ నవీన్ లాజరస్, శైలజ స్టీవెన్ పాల్, దాస్ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పాటల పోటీలో పాల్గొనే పలు అభ్యర్థులు విచ్చేసి పోటీలో పాల్గొనగా హయ్యర్ లెవెల్ కాంపిటీషన్ కి సెలెక్ట్ అయిన సింగర్స్ కి విషపు ఆనంద్ పాల్ చేతుల మీదుగా అర్హత సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో రాజమండ్రి, కుకునూరు, అశ్వరావు పేట, వరంగల్, భూపాలపల్లి, కొత్తగూడెం తెలంగాణ ఆంధ్ర చతిస్గడ్ రాష్ట్రాల నుంచి పాల్గొని అర్హత పొందిన పలువురికి వాళ్ళకి హయ్యర్ లెవెల్ పోటీలకు అర్హులయ్యారు ఈ పోటీలలో, కార్యక్రమంలో పాల్గొన్న వారు నరేష్, దేబోరా, రాజకుమారి, మీనా, రమేష్, అరవింద్, హనీ కృషి పండిట్, .సతీష్, రాణి, మెర్సీ గ్రేస్, ఎస్ కృపమ, నవీన సతీష్, మౌనిక రాధమ్మ, శైలజ, మల్లికార్జున్, జిల్లా బిపిన్ కుమార్, కృపారావు, జూలయ అనేకులు పాల్గొనగా, హయ్యర్ లెవెల్ కాంపిటేషన్ను త్వరలో అనౌన్స్ చేస్తామని ? 10,116/-, బహుమానం తో పాటు రూ .60.000/- రూపాయల విదేశీ ప్రయాణం ఉన్నాయని నిర్వాహకులు .రాజు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా సి ఆర్ టి నిర్వధిక సమ్మె,



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/డిసెంబర్ 20/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ఐటీడీఏ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు డిమాండ్ల సాధన కోసం నిర్వాదిక సమ్మెను కొనసాగించారు. భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నుండి ఐటిడిఏ వరకు ర్యాలీగా ఐటిడి ముందు ఉన్న టెంట్ లో నిర్వాదిక సమ్మెను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీరా శివ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసి గిరిజన బిడ్డలు మారుమూల ప్రాంతాల్లో విద్యను బోధించేటువంటి గిరిజన ఉపాధ్యాయులు రోడ్డు నెట్టడం జరిగినది ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తామని హామీ ఇచ్చి అది నిలబెట్టుకోలేక పోయినది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి270 కాంట్రాక్టు ఉపాధ్యాయులు 65 ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నారు గత 20 సంవత్సరాల నుండి వారు సర్వీస్ కొనసాగిస్తున్న కూడా పాలక ప్రభుత్వాలు మారుతున్న గిరిజన ఉపాధ్యాయుల జీవితాల్లో మార్పు లేదు డిమాండ్ల సాధన కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటిడిఏ భద్రాచలం ముందు నిర్వాదిక సమ్మెను కొనసాగిస్తున్నాము మా యొక్క డిమాండ్స్ సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ మినిమం టైం స్కేల్ ని ఇవ్వాలి 61 సంవత్సరాలతో కూడినటువంటి ఉద్యోగ భద్రతను కల్పించాలి కాంట్రాక్టు ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డును మంజూరు చేయాలి ప్రతి నెల ఒకటో తారీఖున గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను ఇవ్వాలిమహిళా టీచర్లకు ప్రసతి సెలవులను మంజూరు చేయాలి మరణించినటువంటి ఉపాధ్యాయుల కుటుంబాలకి 30 లక్షలు ఇవ్వాలి

పైన తెలిపిన డిమాండ్ల సాధన కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీఆర్టీలు ఐటిడి ముందు సమ్మెను కొనసాగించడం జరిగినది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుపసుపులేటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గుగులోతు రవికుమార్,ట్రెజరీ వెంకట్, ఐటీడీఏ ఇన్చార్జ్ రాజేష్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రాం, వీరన్న , రాష్ట్ర నాయకులు హరీ రామ్ నాయక్,సర్వేశ్,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఉద్యమానికి సంఘీభావంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ చంద లింగయ్య దొర, టి ఎస్ టి టి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులులక్ష్మణ్ నాయక్, హతిరం రామ్ నాయక్, కురుసం నరసింహారావు, తాతారావు, కొమరం బుచ్చయ్య,సురేష్ కోంద్రు రాంబాబు యుటిఎఫ్ జిల్లా నాయకత్వం సంఘీభావం తెలిపారు

## గొల్లపూడి వృద్ధాశ్రమం లో ఫ్రూట్స్ పంపిణీ..



ఖమ్మం/వైరా డిసెంబర్ 14( అక్షరంన్యూస్)

గొల్లపూడి వృద్ధాశ్రమం యొక్క 39 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన వృద్ధుల పండుగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి వృద్ధాశ్రమాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉన్నాయని ఇది చాలా బాధాకరమని మారుతున్న పరిస్థితులు మారుతున్న సాంకేతిక అవసరాలు దృష్ట్యా ఇటువంటి వృద్ధాశ్రమాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో లయన్ శ్రీమతి కన్యదారి హనుమాయమ్ పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఫ్రూట్స్ అందించడమైనది. ఈ కార్యక్రమంలో మిల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సీత. చెరుకుపల్లి వాసవి, వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్ నరసింహారావు, విజయలక్ష్మి మరియు, జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు .

## పేకాట రాయుళ్ల అరెస్ట్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దికుంట గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న అరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు,రూ.9470 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని అరుగురి పై కేసు నమోదు చేసినట్లు ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, ఈవిఎం గదులలో ఎక్సాస్ట్ ఫ్యాన్ ఉన్న ప్రదేశంలో బయటి వైపు మెస్ జాలి ఏర్పాటు చేయాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో చెత్త చేరకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఎం. పార్టీ ప్రతినిధి ప్రభాకర్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి కె. ఉమా శంకర్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హుస్సేన్,అధికారులు, తదితరులు ఉన్నారు.

## చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం..**



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి, కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు %ష్ట్రజూం://ఝతీఝ.ఞఎ.స్త్రశీఙ.ఱఅ%/ నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి, డి.సి.పి.ఓ. విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం.

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:30 గంటల నుండి 10:30 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తల్లాడ మండలం విద్యుత్ శాఖ అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.కావున సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు ప్రజలు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

# అమిత్ షా మంత్రి పదవి,పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 20 (అక్షరం న్యూస్ )

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ను పార్లమెంటులో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఏక వచనంతో శంభో దిస్తూ అవమానించిన తీరును తీవ్రంగా ఆద్వర్యం లో ఖండిస్తూ చొప్పదండి మాల మహానాడుఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ముందుగాబాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు . వెంటనే కేంద్రహెూ మ్ మంత్రి అమిత్ షా తన మంత్రిపదవికి రాజీనామా చేయాలని, అంబేద్కర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అతని పై వెంటనే ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య,మాజీ మండలవైస్ ప్రెసిడెంట్ సంభోజి సునిల్, అన్ని గ్రామాల అధ్యక్షులు కాటం శంకర్, మేకల అనిల్, ఈసరపు అజయ్,కల్లెం రాజు, కనకయ్య, కడారిగంగరాజు, మండల యువ నాయకుడు పిట్టనోహర్,నర్సయ్య,గొల్లవెంకట నర్సు,కుక్కలరామయ్య, డి.శ్రీదరరావు,డి.సాయికిరణ్,బత్తుల నరసింహం, ముద్దమ్ కుమార్,బత్తుల హరీష్,నరేష్, నరసింగ్ అనంతుల లక్షమన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎఫ్.పి.సి. లో సిఈఓ ఉద్యోగానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి ....

ఎఫ్.పి.సి. చైర్మన్ గోవింద కవిత

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్.పి.సి)లో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సిఈఓ)గా తాత్కాలిక పద్ధతిన పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎఫ్.పి.సి. చైర్మన్ గోవింద కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గుర్తింపు పొందిన విద్యా సంస్థల నుండి అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్, అగ్రికల్చర్ మార్కెటింగ్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్మెంట్, అగ్రికల్చర్ డిప్లొమా, తత్సమాన అర్హత కలిగి కంప్యూటర్ పరిజ్ఞానం, ఒక సంవత్సరం వ్యవసాయ సంబంధిత పనిపై అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలనీ, ఎఫ్.పి.సీలో షేర్ కలిగిన మహిళా వాటాదారులు, ఎస్.హెచ్.జి. సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులు ఈ నెల 27 లోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి అనంతరం దరఖాస్తుదారులకు మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు గోవింద కవిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/డిసెంబర్ -20)

ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ ఓరుగంటి తిరుపతి ఆధ్వర్యంలో డా.చింతోజు రాజారాం చేతుల మీదుగా ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు నర్మాల సద్గుణ చారి, ప్రధాన కార్యదర్శి కల్వకోట రాజు, ఆలయ మాజీ అధ్యక్షులు రుద్రోజు రమేష్, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ నాయకులు బంట్రోతు విశ్వనాథం, లక్ష్మీరాజం, తిరుపతి, మాజీ జెడ్పిటిసి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు అంజయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్రావు, నాయకులు సర్వర్ పాషా, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మెంగని మనోహర్, బైతీ నవీన్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# అయోడిన్ వినియోగం పై కళాజాత అవగాహనా



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -20(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలో, పోతుగల్ లో శుక్రవారం ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ కళాజాత అయోడిన్ వినియోగంపై అవగాహనా నిర్వహించింది. అయోడిన్ లోపం కలిగే నష్టాలను, అయోడిన్ గల ఆహారాలను భుజించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, ఓఆర్ డబ్ల్యు బాబు, సంగీత, లక్ష్మణ్, రాయల ఓంకార్ కళాజాత బృందం, ఏఎన్ఎం రేఖ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పేరెంట్, టీచర్స్ మీటింగ్ కు తల్లిదండ్రులు హాజరు కావాలి

నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన.... వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..


ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా జరుపుతున్నందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. పాఠశాలల్లో పిల్లల కోసం పనిచేయడంలో వచ్చే సంతృప్తి దేనిలో రాదని కలెక్టర్ తెలిపారు.

పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పాఠశాలలో ఉన్న ఖాళీలను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తుందని, పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు ధీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు కలిసి హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ టీచర్లను తల్లి దండ్రులు ప్రశ్నించాలని, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. 15 సంవత్సరాల తర్వాత విద్యార్థులు పెద్ద స్థాయికి చేరుకొని నేలకొండపల్లి పాఠశాలను గుర్తుంచుకునేలా మనం పని చేయాలని అన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిధులను పారదర్శకంగా వినియోగించాలి.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



**పబ్లిక్ రీడింగ్ రూమ్ బిల్లులు చెల్లింపునకు అదనపు నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలు..**

**గ్రంథాలయ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్..**

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 20 (అక్షరంన్యూస్)

గ్రంథాల సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలో 17 గ్రామ పంచాయతీలలోని పబ్లిక్ రీడింగ్ రూమ్ లకు 14 లక్షల 9 వేల 275 రూపాయలు చెల్లించాల్సి ఉండగా గతంలో బడ్జెట్ లాప్స్ కావడం జరిగిందని, ప్రస్తుతం 2024-25 సంవత్సరంలో పబ్లిక్ రీడింగ్ రూమ్స్ పద్దుపై అందుబాటులో ఉన్న 10 లక్షల రూపాయలను చెల్లించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పబ్లిక్ రీడింగ్ రూమ్స్ కు చెల్లించాల్సిన మిగిలిన 4 లక్షల 9 వేల 275 రూపాయలను గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూమ్స్ నిర్వహణ పద్దు క్రింద కేటాయించాల్సిందిగా కోరుతూ సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. జిల్లాలో ఉన్న గ్రంథాలయాల మరమ్మత్తు కోసం 83 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి 50 లక్షలు ఖర్చు చేయుటకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మిగిలిన 33 లక్షల ఖర్చు చేసేందుకు తదుపరి జరిగే సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి గ్రంథాలయ సెస్ ను ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, వయోజన విద్య ఉపసంచాలకులు జయశంకర్, గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, గ్రంథాలయ సిబ్బంది జె. భాస్కర్, వి. అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య**



కరీంనగర్/చిగురుమామిడి/ డిసెంబర్ 20(అక్షరం న్యూస్)

కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ నామవాచకాన్ని అవమానిస్తూ పార్లమెంట్ లో మాట్లాడడం భారతజాతి మొత్తాన్ని అవమానించడమేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఒక ప్రకటనలో అన్నారు.హెూంమంత్రి మాటల్లో అంబేద్కర్ నామవాచికంపై వ్యంగ్యం ధ్వనిస్తుందని, ఇంతవరకు ఎప్పుడు ఇలా జరుగలేదన్నారు. పార్లమెంట్లో రాజ్యాంగ కర్తను అవమానించడం 1989 అట్రాసిటీ చట్టం ప్రకారం నేరమే అవుతుందని ఆయన అన్నారు.అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానించింది అనే నెపంతో అంబేద్కర్ ను ద్వేషించడం వరకు వెళ్లడం భారతదేశ ప్రజాస్వామిక లౌకికవాద భావజాలం మీద గొడ్డలి వేటని..మరోసారి ఇలా జరగకుండా ఉండాలి అంటే అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని అన్నారు. అలాగే ఈ దేశ పౌరులకి అతను క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# అమిత్ షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు




కరీంనగర్/చిగురుమామిడి/డిసెంబర్ 20(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అందే మేకల పర్శురాములు ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ, ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి శుక్రవారం ఎస్సై బి. రాజేష్‌కు ఫిర్యాదు చేశారు.కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించినందుకు వెంటనే పదవి నుండి తొలగించాలని, బహిరంగ క్షమాపణలు చెప్పాలని అయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల యువజన అధ్యక్షుడు బోయినీ వేణుగోపాల్ ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ మిట్టపెల్లి ఆదర్శ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగే పర్శరాములు,గ్రామ అధ్యక్షులు ఏనగందుల లక్ష్మన్, మచమల్ల రమణయ్య, కవ్వంపెల్లి సంజీవ్ , అందే సురేష్ ,కున మహేందర్ మండల యువ నాయకులు జిల్లెళ్ల రమేష్ , కిషోర్, శ్రావణ్ , వంతడుపుల బిక్షపతి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 20(అక్షరంన్యూస్)

తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయం త్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1)(ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609